మంగళవారం 15 ఆగస్టు 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

బానిసత్వపు సంకెళ్ళను తెంచుకుని స్వేచ్ఛను పొందిన రోజు ఇది. హక్కుల కోసం పోరాడి విజయం సాధించిన శుభదినం. పోరాడి సాధించుకున్న హక్కులను ఎక్కడ కాలరాసినా, వ్యవస్థలను కూలదోసినా, రాజ్యాంగాన్ని ఉల్లంఘించినా... వాటిని నిలబెట్టుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉంది. లేదంటే దేశం కోసం మహనీయులు చేసిన త్యాగాలను వృధా పరచిన వాళ్ళం అవుతాం. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

\- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2476** కి.మీ.

14-8-2023 నడిచిన దూరం: **22.8** కి.మీ.

## శత వసంతాల స్వతంత్ర భారతావనికి

# చంద్రబాబు విజన్

**నేడు విశాఖలో ఇండియా విజన్ -2047 డాక్యుమెంట్ విడుదల చేయనున్న చంద్రబాబు**



విశాఖపట్టణం: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా భారత దేశం ఎదిగేందుకు రూపొందించిన ఇండియా విజన్ -2047 డాక్యుమెంట్‌ను టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సోమవారం విశాఖలో విడుదల చేయనున్నారు. మేధావులు, విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉన్నత విద్యావంతులు, పలు రంగాల నిపుణుల సమక్షంలో వైజాగ్‌లో విజన్ డాక్యుమెంట్ విడుదల చేయనున్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్ కోసం ఎంతో మేధోమథనం అనంతరం, చంద్రబాబు ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న ఈ డాక్యుమెంట్‌పై అన్ని వర్గాల సూచనలు స్వీకరిస్తారు. ఆర్థిక విశ్వగురు స్థానానికి భారత్ చేరుకునేందుకు ఐదు వ్యూహాలను ఈ విధాన పత్రంలో ప్రతిపాదించారు. మూడేళ్ల క్రితం ఏర్పాటైన జీఎఫ్‌ఎస్‌టీ (గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్) బృందం ఈ విధాన పత్రం రూపకల్పనపై గత కొద్ది నెలలుగా పని చేస్తోంది.

\- మిగతా 2లో..

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్

- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్ష
- దేశ జీడీపీ ఏటా పెరుగుతోందని వెల్లడి
- మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని స్పష్టీకరణ



న్యూఢిల్లీ: స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మంగళవారం భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశాన్ని అందించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం ఈ విషయాన్ని మరోసారి గుర్తు చేస్తుందని సోమవారం సాయంత్రం జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ముర్ము పేర్కొన్నారు. త్రివర్ణ పతాకాన్ని చూస్తే మన హృదయం ఉప్పొంగుతుందన్నారు. భారత దేశ జీడీపీ ఏటా పెరుగుతోంది. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక కార్యక్రమాలు రూపొందుతున్నాయి. ఆదివాసీల అభివృద్ధి కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మనమహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ ఏడాది చంద్రయాన్ - 3 ప్రయోగం చేపట్టాం. చంద్రయాన్-3 జాబిల్లిపై కాలు మోపే ఘడియ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. సౌర, పవన విద్యుదుత్పత్తి పెంచే కార్యక్రమాలు చేపట్టాం. 2047 లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలి అని ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు. పేదరికం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలను విముక్తి చేయడం ద్వారా దేశం అన్ని రంగాలలో గొప్పప్రగతిని సాధిస్తోందని ముర్ము నొక్కి చెప్పారు. కోవిడ్-19 మహమ్మారి అల్లకల్లోలమైన సమయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండటమే కాకుండా

\- మిగతా 4లో..

# అభివృద్ధి, సంక్షేమం సైకిల్‌కు రెండు చక్రాలు!




6

- జగన్ అధికారంలోకి వచ్చాక అన్నిరంగాలను దెబ్బతీశాడు
- పరిశ్రమలు పొరుగురాష్ట్రాలకు క్యూ కడుతున్నాయి
- ఆంధ్రులు తలదించుకునే పరిస్థితులు కల్పించారు
- అధికారంలోకి వచ్చాక ఆడిటర్లకు ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దు
- స్వేచ్ఛగా వృత్తినిపుణుల విధినిర్వహణకు అవకాశం కల్పిస్తాం
- ఆడిటర్లతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

## ఏపీ ఆర్థిక దుస్థితికి జగన్‌రెడ్డి అసమర్థతే కారణం

- 8 నుంచి 11వ స్థానానికి దిగజార్చారు
- తెలంగాణ కంటే ఏపీ 7 స్థానాలు ఎందుకు పడిపోయింది?
- విద్యుత్ వినియోగదారులను దోచుకుంటున్నది చాలక ఉద్యోగుల సొమ్ములపై పడతారా?
- వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన యనమల రామకృష్ణుడు

4

బుధవారం వరకు

## అరెస్టులొద్దు

పుంగనూరు ఘటనలో టీడీపీ కీలక నేతలకు ఊరట

2

**లోపలి పేజీల్లో..**

రాష్ట్రంలో ఫాసిజం ప్రమాద ఘంటికలు
టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడి ఆగ్రహం
2

అధికార దుర్వినియోగంతో
అక్రమంగా ఓట్ల తొలగింపు
ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే ఏలూరి
2

ఉత్తరాంధ్రను
దోచేస్తున్నారు
జగన్ సర్కారుపై జనసేనాని ఆగ్రహం
4

కేంద్రం ఇచ్చే వడ్డీ తానే ఇస్తున్నట్లుగా
జగన్ గొప్పలు:
ఆచంట సునీత
10

హిమాచల్‌ప్రదేశ్‌లో వర్ష బీభత్సానికి
29 మంది మృతి
15



### రాష్ట్రంలో
## ఫాసిజం ప్రమాద ఘంటికలు

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడి ఆగ్రహం**

అమరావతి: ప్రజాస్వామ్యం ముసుగులో దాగిన ఫాసిజం పడగలు ఏపీలో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా చేజర్ల మండలం పాతపాడులో 5వ వార్డుకు నామినేషన్ వేసిన బాబాసాహెబ్‌పై వైసీపీ నాయకులు దాడి చేసి విత్ డ్రా చేసుకోవాలని బెదిరింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గమని సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నియంత పాలనలోనూ కనిపించని దౌర్జన్య కాండను జగన్‌రెడ్డి రాష్ట్రంలో కొనసాగిస్తున్నారన్నారు. బాబాసాహెబ్‌పై దాడి చేసిన వైసీపీ గూండాలను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నామినేషన్ వేసినందుకు బైకు దగ్ధం**

చేజర్ల మండలం పాతపాడులో వార్డు ఉప ఎన్నికలో టీడీపీ తరపున నామినేషన్ వేసినందుకు బాబాసాహెబ్ బైక్‌కు వైసీపీ నేతలు నిప్పు పెట్టి దగ్ధం చేశారు. ఈనెల 10న టీడీపీ తరపున 5వ వార్డుకు బాబాసాహెబ్ నామినేషన్ వేశారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలంటూ వైసీపీ నేతలు ఒత్తిడి తెస్తున్నారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలంటూ వైసీపీ నేత కాకుమూరు రాజారెడ్డి బెదిరిస్తున్నట్లు బాబాసాహెబ్ ఆరోపించారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం వైసీపీ నాయకులు తన బైక్ లాక్కొని దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకుల వద్ద ఉన్న బైక్‌ను ఆదివారం అర్ధరాత్రి పెట్రోల్ పోసి తగలబెట్టారని ఆరోపించారు. ఫిర్యాదు ఇచ్చి మూడు రోజులవుతున్నా పోలీసులు పట్టించుకోలేదని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

### శత వసంతాల స్వతంత్ర భారతావనికి
# చంద్రబాబు విజన్

(మొదటి పేజీ తరువాయి)

గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్ అనే ఈ సంస్థ లాభాపేక్ష లేని సంస్థగా పనిచేస్తోంది. మూడేళ్ల క్రితం ఏర్పాటైన ఈ సంస్థకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చైర్మన్‌గా ఉన్నారు. దీనిలో ఆర్థిక రంగ నిపుణులు, పర్యావరణ వేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పని చేసిన అధికారులు, కార్పొరేట్ ప్రముఖులు, విద్య, వైద్య, న్యాయ, మీడియా రంగ నిపుణులు, కార్పొరేట్ రంగ వ్యక్తులు ఉన్నారు. విధానాల రూపకల్పన, రీసెర్చ్, నాలెడ్జ్ షేరింగ్ అనే అంశాలకు జీఎఫ్ఎస్టీ వేదిక గా పనిచేస్తోంది. మౌలిక సదు పాయాలు, నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, తయారీ పరి శ్రమల, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, టెక్నాలజీ, ఎనర్జీ, స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్, వాతావరణ మార్పులు, ప్రజా ఆరోగ్యం వంటి అంశాలపై జీఎఫ్ఎస్టీ పని చేస్తుంది.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే 2047 నాటికి ప్రపంచ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా విధానాల రూపకల్పన కోసం కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా స్ట్రాటజీస్ ఫర్ ఇండియా @ 100 అనే కాన్సెప్ట్‌పై జీఎఫ్ఎస్టీ పనిచేస్తోంది. ఆయా రంగాల నిపుణులు, విద్యావేత్తలు, సంస్థ లు, వ్యక్తుల భాగస్వామ్యంతో నివేదిక లు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే విశా ఖలో విజన్ డాక్యుమెంట్ - 2047ను చంద్రబాబు విడుదల చేయనున్నారు.

**చంద్రబాబు పర్యటన వివరాలు**

నేటి నుంచి నాలుగు రోజుల పాటు విశాఖ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో చంద్రబాబునాయుడు పర్యటన. అగస్టు 15వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విశా ఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు.

ఇండియా విజన్-2047 డాక్యుమెంట్ విష్కరణలో భాగంగా బీచ్ రోడ్‌లో సాయం త్రం 4 గంటలకు పాదయాత్ర, ఎంజీఎం గ్రౌండ్‌లో సభలో పాల్గొంటారు. భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార కార్యక్ర మంలో భాగంగా 16వ తేదీ నుంచి మూడు రోజుల పాటు డాక్టర్ బీఆర్ అవబే ద్కర్ కోనసీమ జిల్లాలో సమావేశాలు, రోడ్ షోలు, సభల్లో పాల్గొంటారు.

### డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో
## చంద్రబాబు పర్యటన వివరాలు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. ఇందుకు సం బంధించి చంద్రబాబు పర్యటన షెడ్యూల్ విడుదలైంది. 16వ తేదీ మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కపిలేశ్వరపురం మండలం అచ్యుత్‌పు రంలో సాయంత్రం 4గంటలకు కొబ్బ రి, కూరగాయలు, వరి రైతులతో రచ్చ బండ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనం తరం బయలుదేరి భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో సాయంత్రం 6 గంటల నుంచి 7.30 వరకు మండపేట కలువపువ్వు సెం టర్‌లో జరిగే బహిరంగసభలో చంద్రబాబు ప్రసంగిస్తారు.రాత్రికి మండపేటలో బసచేయ నున్నారు. 17న మండపేటలోని అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతలతో చంద్రబాబు భేటీ అవుతారు. రానున్న ఎన్నికల దృష్ట్యాపార్టీ నేతలకు దిశానిర్దేశంచేసి లంచ్ పూర్త యిన తరువాత మధ్యాహ్నానికి మహిళలతో మహా శక్తియాత్రలో పాల్గొని కొత్తపేటలోని కాపు కల్యాణ మండపానికి చేరుకుంటారు. సాయంత్రం 4గంట ల నుంచి గంట సేపు మహిళాశక్తి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. తరువాత మహిళలతో ప్రత్యేకంగా భేటీ అవుతారు. జూనియర్ కళాశాల సమీపంలో సాయంత్రం 5.30 నుంచి జరిగే బహి రంగ సభలో పాల్గొంటారు. అనంతరం కొత్తపేట నుంచి బయలుదేరి రాత్రికి అమలాపురం చేరుకుం టారు. 18వ తేదీ ఉదయం 10గంటల నుంచి కొత్త పేట, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ నాయకులతో భేటీ అవుతారు. సాయంత్రం 4 గం టల నుంచి 2 గంటలపాటు భవిష్యత్తుకు గ్యారం టీపై చంద్రబాబు నాలుగు కిలోమీటర్లు అమలాపు రం పట్టణ పురవీధుల్లో పాదయాత్ర నిర్వహిస్తారు. వెంకన్నబాబు ఆలయంవద్ద నుంచి గడియారస్తం భం సెంటర్‌వరకు పాదయాత్ర నిర్వహిస్తారు. అనం తరం గడియారస్తంభం సెంటర్‌లో 6.30 నుంచి 8 గంటల వరకు జరిగే బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొని టీడీపీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించను న్నారు. బహిరంగ సభ అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హైదరాబాద్‌కు పయనం కానున్నట్టు టీడీపీ పార్టీ కార్యాలయం షెడ్యూల్ విడుదల చేసింది.

## బుధవారం వరకు అరెస్టులొద్దు

**పుంగనూరు ఘటనలో టీడీపీ కీలక నేతలకు ఊరట**

అమరావతి:రాష్ట్రంలో పెనుసంచలనం సృష్టించిన పుంగనూరు ఘటనలో టీడీపీ కీలకనేత, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ గంటా నరహరికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ నెల 17వ తేదీ వరకు నరహరిని పోలీసులు అరెస్ట్ చేయకూడదంటూ సోమవారం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. ఇదే కేసులో టీడీపీ నేతలు మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కూడా హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి అడిషనల్ అడ్వ కేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. అయితే.. పిటిషనర్ల వాదనలు వినిపించేందుకు గాను కేసును బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. వాదనలు వినేంతవరకూ ఉమ,కిషోర్‌కుమార్‌రెడ్డిలను అరెస్ట్ చేయవద్దని హై కోర్టు ఆదేశించింది. ఇదే విషయాన్ని రాష్ట్ర పోలీసులకు చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు సూచించింది.మొత్తానికి చూస్తే.. ముగ్గురు కీలక నేతలకు ఇది పెద్ద ఊరట అని చెప్పుకోవచ్చు.

ఇదిలా ఉంటే.. పుంగనూరు ఘటనలో కేసుల సంఖ్య పెరుగు తోంది. ఇప్పటి వరకూ మొత్తం కేసుల సంఖ్య ఏడుకు చేరగా.. 246 మందికిపైగా టీడీపీ నాయకులు, శ్రేణులను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. అన్ని కేసుల్లోనూ ఏ1గా పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డిని చూపారు. కాగా.. పుంగనూరు బండ్లపల్లెకు చెందిన వి.చిన్నరెడ్డెప్ప(59), రొంపిచెర్ల మండలం మోటుమల్లెలకు చెందిన ఎం.చెంగ్రాయనాయుడు (55), ఎం.వెంకట్రమణ నాయుడు (66)ను తాజాగా అరెస్టుచేసి రిమాండుకు పంపారు. దీంతో అరెస్టయినవారి సంఖ్య 74కు చేరింది. 7 కేసుల్లో 246 మందిని నిందితులుగా చూపగా.. ఇతరుల జాబితాలో ఇంకెంతమంది కార్యకర్తలు, నాయకుల పేర్లు చేరతాయోనన్న ఆందోళనలో టీడీపీ వర్గాలు ఉన్నాయి. అసలు పుంగనూరుకే తామురాలేదని, కానీ వైసీపీ నేతలు చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులుపేర్లు కేసుల్లో చేర్చారని పలువురు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. తాము గొడవకు వెళ్లలేదని, అసలు పుంగ నూరు లోనేలేమనే సాంకేతిక, రికార్డుపరమైన ఆధారాలున్నాయ ని పలువురు చెబుతున్నారు.

# అధికార దుర్వినియోగంతో అక్రమంగా ఓట్ల తొలగింపు

- టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు కుట్ర
- అక్రమార్కులపై తక్షణం చర్యలు తీసుకోవాలి
- బీఎల్‌వోలపై ఒత్తిడితో పోలీసుల పెత్తనం
- నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నేత పన్నాగం
- ఓట్లు తొలగించేందుకు సిబ్బందిపై పోలీసులతో ఒత్తిడి
- ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రత్యేకబృందాలు ఏర్పాటు
- వలసలు వెళ్లినవారి ఓట్ల తొలగించేలా ప్రణాళిక
- కేంద్ర ఎన్నికల సంఘం తక్షణం దృష్టిసారించాలి
- ఎన్నికల సంఘానికి ఆధారాలతో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



అమరావతి: బాపట్ల జిల్లా పర్చూరు నియోజక వర్గంలో అక్రమంగా జరుగుతున్న ఓట్ల తొలగింపు పై తక్షణ చర్యలు కోరుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించడానికి అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగా నికి పాల్పడుతూ అధికారులపై ఒత్తిడి చేస్తూ నిబం ధనలను ఉల్లంఘిస్తున్నారని సమవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సర్వేలో బూత్ లెవెల్ ఆఫీసర్లపై పోలీసు అధికారుల రోజు వారీ సమీక్ష చేస్తున్నారని పేర్కొన్నారు. ఫారం నెం.7 ద్వారా తెలుగుదేశంపార్టీ ఓటర్లను తొలగించడాని కి అధికారపార్టీ తరపున పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని వివరించారు. గంప గుత్తగా పెద్ద మొత్తంలో తెలుగుదేశంపార్టీ సాను భూతిపరుల ఓట్లను తీసివేయడానికి బీఎల్ఓ, ఎన్ని కల సిబ్బందిపై అధికారపార్టీ నేతలు తీవ్ర ఒత్తిళ్ళ కు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కరువు పీడిత జిల్లా కావడంతో, చాలా మంది ప్రజలు హైదరా బాద్‌లో జీవిస్తున్నారన్నారు.యువకులు విద్య లేదా తాత్కాలిక ఉపాధి కోసం వెళ్ళి స్థానిక గ్రామాలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారన్నారు. వలస వెళ్లారనేపేరుతో ఓట్లనుతొలగించే కుట్రలకు పాల్ప డుతున్నారన్నారు. వారికి తల్లిదండ్రులు, కుటుం బాలు వున్నాయన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలకు అనుగుణంగానే వారు ఉన్నారని లేఖలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులుగా భావిస్తున్న వారి ఓట్ల తొలగిం పునకు పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే దృష్టి సారించా లన్నారు. తెలుగుదేశం పార్టీ ఓటర్ల ను తొలగించి రాజకీయ లబ్ధి పొందేందుకు ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా అధికారపార్టీ నాయకు లు వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దాదా పు 50 శాతం పోలింగ్ బూత్‌లకు మహిళా పోలీసులను బూత్ లెవల్ ఆఫీసర్‌లుగా నియమిం చారని తెలిపారు. వారి పనిపై ఒత్తిడి తెచ్చేందుకు, అధికార పార్టీకి అనుకూలంగా పని చేసేలా నిబం ధనలకు విరుద్ధంగా సాధారణ పోలీసు అధికారు లకు వారిపై పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు.

ఈ మొత్తం వ్యవహారాన్ని నియోజకవర్గ వైఎస్ ఆర్‌సీపీ ఇన్‌చార్జి సమీక్షించేలా ఈ మహిళా పోలీ సులపై పోలీసు ఉన్నతాధికారులు ఒత్తిడి తెస్తున్నా రని తెలిపారు. ఇతర బూత్ లెవల్ ఆఫీసర్లుగా పని చేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులైన సంక్షేమ సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు ఓటరు నమోదు తొలగింపులో అవకత వకలకు పాల్పడేలా వారి రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఫారం 7ను దాఖలు చేసి నియోజకవర్గం మొత్తం ఓటర్ల ను తొలగించడం అనేదిఎన్నికల ప్రక్రియను తారు మారు చేయడమే అన్నారు. ఓటర్ జాబితా సవర ణలో ఎలాంటి వత్తిడి లేకుండా నిబధనలు పాటిం చేలా అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శించాలన్నారు. అత్యంత గోప్యంగా సాగుతున్న ఈ ఓటర్లు తొలగింపు వ్యవహారాన్ని ప్రత్యేక కేసుగా పరిగణించి సమగ్ర విచారణ జరపాలన్నారు. ఎన్ని కల నేరాలకు పాల్పడేలా బూత్ స్థాయి అధికారు లపై ఒత్తిడి తెస్తున్న పోలీసు, ఇతర అధికారులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరగకుండా రాష్ట్రం మొత్తం ఆద ర్శంగా ఉండేలా ఎన్నికలకమిషన్ చర్యలను ప్రారం భించాలన్నారు. అధికారులు స్వేచ్ఛగా పనిచేసేలా వారిపై ఒత్తిడి లేకుండా చూడాలన్నారు.

# యువగళం-జనవాణి 184వ రోజు




## 14-08-2023

**నిడమర్రు, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం (గుంటూరు జిల్లా).**

**కృష్ణానది చెంతనే ఉన్నా తాగునీరు అందించలేని అసమర్థుడు జగన్మోహన్ రెడ్డి!**

ఈరోజు రావెల క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, నిడమర్రు శివార్లలో నా సొంత నియోజకవర్గం మంగళగిరిలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉంది. రెండురోజులపాటు కుటుంబసభ్యుడిలా తాడికొండ నియోజకవర్గ ప్రజలు నాపై చూపిన ఆదరాభిమానాలు మరువలేను. సరిపూడి గ్రామానికి చెందిన బత్తుల సాంబశివరావు తమ ఇబ్బందులను తెలియజేస్తూ... నేను 10ఎకరాల్లో పత్తి సాగు చేశాను. నకిలీ విత్తనాలకారణంగా ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సిన పత్తి... 5 క్వింటాళ్లు వచ్చిందని చెప్పాడు. మరో రైతు శంకరయ్య మాట్లాడుతూ... నేను కౌలురైతును. 6ఎకరాల్లో మిర్చి సాగుచేశాను. తామరతెగులు రావడంతో పంట పాడైపోయింది. రూ.4లక్షలు అప్పుల్లో మునిగిపోయాను. అకాల వర్షాల వల్ల తాలుకాయలు అధికంగా వచ్చాయి. ప్రభుత్వం నుండి నాకు ఒక్క రూపాయి కూడా సాయం అందలేదు. వ్యవసాయం మానేసి కూలీ పనులకు వెళ్తున్నానని చెప్పాడు. మర్రి నరేష్ అనే మరో రైతన్న తమ బాధలను చెబుతూ... గతేడాది 3ఎకరాల్లో 341రకం మిర్చి సాగుచేశాను. ఎకరాకు రూ.1.70లక్షలు పెట్టుబడి పెడితే, 6క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కౌలు కార్డు లేకపోవడంతో రైతుభరోసా కూడా రాలేదు. ఎకరాకు రూ.25వేలు కౌలు చెల్లించాలి. ఎరువుల షాపులో రూ.3లక్షలు పైబడి బకాయిపెట్టాను. దిక్కుతోచని పరిస్థితుల్లో మా ఇంటి కాగితాలు తనఖాపెట్టానని ఆవేదన చెందాడు. రాష్ట్రంలో వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా అన్నదాతలు పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయారు. దేశం మొత్తమ్మీద అప్పుల్లో ఏపీ రైతులను జగన్ మొదటిస్థానంలో నిలిపాడు. కోర్టు దొంగను వ్యవసాయమంత్రిని చేయడంతో ఆయన సిబిఐ కేసుల్లో బిజీగా ఉన్నాడు. ఇటువంటి వాళ్లు ఉన్న ప్రభుత్వంలో రైతులకు ఏవిధంగా మేలు జరుగుతుంది?!

పాదయాత్ర దారిలో తాడికొండ ప్రజలు నన్ను కలిసి తమగోడు విన్నిస్తూ... మేం తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. హరిశ్చంద్రపురం నుండి కృష్ణానీళ్లు సరిగా అందక ఇబ్బంది పడుతున్నాం. 3 రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. వర్షం పడినప్పుడు మురుగునీరు రోడ్లపై నిలిచిపోతుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సంక్షేమంపై లక్షల కోట్లు ఖర్చుపెడుతున్నానని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గ్రామీణ ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేకపోతున్నారు. రాయలసీమలో యువగళం పాదయాత్ర సందర్భంగా మంచినీళ్ల కోసం అక్కడి ప్రజలు కిలోమీటర్ల దూరం వెళ్లడం కళ్లారా చూశాను. కృష్ణానది చెంతనే ఉన్నా తాడికొండ ప్రజలకు తాగునీరు అందించలేకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి అద్దం పడుతోంది. జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం నిధులిచ్చినా వాడుకోలేని అసమర్థుడు జగన్మోహన్ రెడ్డి. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తుంది.

తాడికొండ శివార్లలో ఆడిటర్లతో సమావేశమైవారి సాధకబాధకాలు విన్నాను. నర్సరావుపేటకు చెందిన సిఎ ప్రాక్టీషనర్ చేకూరి సాంబశివరావు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం సంబంధంలేని విషయాల్లో ఆడిటర్లను ఇరికించి వేధిస్తోంది. గత నాలుగేళ్లుగా రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు.మీరు అధికారంలోకి వచ్చాక ఏపీని ఏవిధంగా గట్టెక్కిస్తారని అడిగారు. గుంటూరుకు చెందిన రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఏపీకి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల నుండి ముప్పు పొంచిఉంది. మన రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడడంతో ఆ నగరాలకు నైపుణ్యంగల యువత వలసలు వెళ్లిపోతున్నారు.దీనివల్ల రాష్ట్రంలో మానవ వనరులు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఒంగోలుకు చెందిన ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఇండస్ట్రియల్ పాలసీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా ఉండి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చేవి. ఇప్పుడు సబ్సిడీలు తగ్గించడంతోపాటు పరిశ్రమలు పెట్టేవాళ్లకు భూములు కేటాయింపులోకూడా ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. గుంటూరుకు చెందిన రాజారావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆడిటర్లపై సీఐడీ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఎస్‌సీపీ చట్టాన్ని కూడా పోలీసులు లెక్కచేయకుండా హింసిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక అందరి మాదిరిగానే ఆడిటర్లు కూడా బాధితులుగా మారారు. జె-ట్యాక్స్ కోసంలేని సమస్యను సృష్టించడం ఈ ప్రభుత్వంలో పరిపాటిగా మారింది. సినిమా రంగాన్ని కూడా తాజాగా ఇలాగే వేధిస్తున్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాబోయే టిడిపి ప్రభుత్వం ఆడిటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ విధులు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | సోమవారం నడిచిన దూరం: | 185వ రోజు మంగళవారం |
|---|---|---|
| 2476 కి.మీ. | 22.8 కి.మీ. | మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం |

సాయంత్రం

2.00-నిడమర్రు శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
2.45 - నిడమర్రు సెంటర్‌లో పసుపు రైతులతో సమావేశం.
3.30 - బేతపూడి బాపూజీనగర్‌లో స్థానికులతో మాటామంతీ.
4.00 - మంగళగిరి రైల్వేగేటు వద్ద మహిళలతో సమావేశం.
4.30 - మంగళగిరి మార్కెట్ యార్డు వద్ద టిడ్కో లబ్ధిదారులతో భేటీ.
4.40-పాతబస్టాండు వద్ద ముస్లిం సామాజికవర్గీయులతో సమావేశం.
5.10 - మున్సిపల్ ఆఫీసు వద్ద బిసి సామాజికవర్గీయుల సమావేశం.
5.25 - ఆర్టీసి బస్టాండు వద్ద స్థానికులతో మాటామంతీ.
5.55-నవులూరు రోడ్డులో టూవీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ.
6.25- యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు వద్ద విడిది కేంద్రంలో బస.



## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన చంద్రబాబు

చండీఘడ్: హిమాచల్‌ప్రదేశ్ పర్యటనకు వెళ్లిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం తిరుగుప్రయాణంలో సోమవారం హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను కలుసుకున్నారు. తన సతీమణి భువనేశ్వరితో కలిసి బాబు హిమాచల్ పర్యటనకువెళ్లారు.పర్యటన ముగించుకొని తిరిగొస్తూ తెలుగు వ్యక్తి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను హర్యానా రాజ్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.బాబు దంపతులకు గవర్నర్,ఆయన సతీమణి బండారు వసంత రాజ్‌భవన్‌లో స్వాగతంపలికారు.ఈ సందర్భంగా చంద్రబాబు, భువేశ్వరికి గవర్నర్ దంపతులు శాలువా కప్పి, కృష్ణుడి విగ్రహాన్ని అందజేశారు. సుమారు అరగంటకు పైగా బాబు-దత్తన్న చర్చించుకున్నారు. గవర్నర్ ఆరోగ్యంపై బాబు ఆరాతీశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై కూడా చర్చ జరిగినట్లు తెలియవచ్చింది. ఈ భేటీకి సంబంధించి హర్యానా రాజ్ భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.



**హిందీ చిత్రాలు**

చండీరాణి, నయాఆద్మీ చిత్రాల ద్వారా హిందీ భాషలో నటించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

తాడికొండ నియోజకవర్గంలో యువనేత లోకేష్‌కు స్వాగతం పలికి గజమాలతో సత్కరించిన పార్టీ నాయకులు. చిత్రంలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్.



**మన చంద్రన్న**
అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**బాల సంజీవని**

'బాల సంజీవని' పథకం అమలు చేయడం ద్వారా 7 లక్షల మంది తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

**అన్నదాతల సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?**

190 99% హామీల అమలు అంటే ఇదేనా?




వైఎస్సార్ రైతు భరోసా

- రైతన్నలకి వడ్డీలేని పంట రుణాలు ఇస్తాం.

నేడు

సున్నా వడ్డీ కింద రూ.4 వేల కోట్లు కేటాయించాలి.. కానీ రూ. 100 కోట్లు కేటాయించి మోసం చేశారు.

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేసిన జగన్‌రెడ్డి

# ఏపీ ఆర్థిక దుస్థితికి జగన్‌రెడ్డి అసమర్థతే కారణం

- 8 నుంచి 11వ స్థానానికి దిగజార్చారు
- తెలంగాణ కంటే ఏపీ 7 స్థానాలు ఎందుకు పడిపోయింది?
- విద్యుత్ వినియోగదారులను దోచుకుంటున్నది చాలక ఉద్యోగుల సొమ్ములపై పడతారా?
- మద్యం బాండ్లలోకి విద్యుత్ ఉద్యోగుల పీఎఫ్, పెన్షన్ నిధులు మళ్లించే హక్కు మీకెవరిచ్చారు?
- వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన యనమల రామకృష్ణుడు



అమరావతి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతికి చేరటానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అసమర్థతే కారణమని శాసన మండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఏపీ ఆర్థిక పరిస్థితి ఏడాదికేడాదికి దిగజారుతోందని చెబుతున్నా జగన్‌రెడ్డి పెడచెవిన పెట్టారన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళుతోందని గత నాలుగేళ్లుగా ఏకరవు పెడుతున్నా ప్రతిపక్షాలపై విరుచుకుపడటం తప్ప ఏ మాత్రం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని సోమవారం ఒక ప్రకటనలో యనమల పేర్కొన్నారు. ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వాస్తవ ఆర్థిక పరిస్థితిని విశ్లేషించకుండా పదేపదే అబద్ధాలను వల్లెవేస్తున్నారు. నేడు డాయిష్ బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త కౌశిక్ దాస్ చేసిన సర్వేకు వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారు? ఆర్థిక స్థితిలో దేశంలోని రాష్ట్రాలలో ఏపీ 11వ స్థానానికి పడిపోవడానికి కారణం జగన్ రెడ్డి అసమర్థత కాదా? మన కంటే వనరులు తక్కువ ఉన్న తెలంగాణ ఆర్థికస్థితి ఎంతో మెరుగ్గా 4వ స్థానానికి వృద్ధి చెందడం, రాష్ట్రం వెనకబడటం జగన్‌రెడ్డి చేతగాని తనం కాదా? ఆర్థికలోటు, పన్నుల ఆదాయం, అప్పులు, జీఎస్డీపీ కేటగిరీల్లో రాష్ట్రం చాలా దారుణమైన స్థితిలో ఉంది. రెవెన్యూ డెఫిసిట్, ఫిజికల్ డెఫిసిట్ విపరీతంగా పెరిగిపోయాయి. విభజన నాటికి రాష్ట్ర రెవెన్యూ లోటు 2.62 శాతంగా ఉండేది. దాన్ని 2018-19నాటికి 1.61 శాతానికి తగ్గించాం. అది ఇప్పుడు 3.60 శాతానికి పెరిగింది. 2018లో రూ.16వేల కోట్లు ఉన్న రెవెన్యూ లోటు నేడు రూ.40 వేల కోట్లకు ఎందుకు పెరిగింది? 2018 నాటికి బహిరంగ మార్కెట్ రుణాలు రూ.2.5 లక్షల కోట్లు ఉంటే ఈ మూడేళ్లలో అవి రూ.4.42లక్షల కోట్లకు ఎందుకు పెరిగాయి? జగన్ రెడ్డి నిర్వాకం వల్ల రాష్ట్ర రెవెన్యూ నుంచి దాదాపు రూ.30వేల కోట్లు వడ్డీల చెల్లింపుకే వెచ్చించాల్సిన పరిస్థితి దాపురించింది.

నిన్నటి వరకు విద్యుత్ వినియోగదారులపై రూ.57 వేల కోట్ల భారాలు వేసి ఇష్టానుసారం దోచుకున్న జగన్ రెడ్డి నేడు విద్యుత్ ఉద్యోగుల నిధులపై పడ్డారు. మద్యం బాండ్లు విడుదల చేసి వాటికి విద్యుత్ ఉద్యోగుల పీఎఫ్, పెన్షన్ నిధులను అటాచ్ చేస్తున్నారు. ఇప్పటికే మద్యం బాండ్లతో రూ.16 వేల కోట్లు అప్పులు తెచ్చిన జగన్ రెడ్డి నేడు మరో 11,600 కోట్లు అప్పులు తెచ్చేందుకు బాండ్ల వేలానికి వెళుతున్నారు. విద్యుత్ ఉద్యోగుల నిధులను మద్యం బాండ్లకు అటాచ్ చేసే హక్కు జగన్ రెడ్డికి ఎవరిచ్చారు? జగన్‌రెడ్డి ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులకు రూ.33వేల కోట్ల బకాయిలు చెల్లించాలి. అది చాలదన్నట్లు ఇప్పుడు విద్యుత్ ఉద్యోగుల సొమ్ములు సైతం తాకట్టుపెట్టడం శోచనీయమని యనమల విమర్శించారు.

## 2047 నాటికి అభివృద్ధి చెందిన
# దేశాల జాబితాలో భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఇతరులకు ఆశాజ్యోతిగా ఉందని, ప్రపంచ ఆర్థిక వృద్ధి కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని ఆమె అన్నారు. ప్రపంచ స్థాయిలో ద్రవ్యోల్బణం ఆందోళన కలిగిస్తోంది, అయితే భారతదేశంలో ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ దానిని నియంత్రించగలిగాయన్నారు. అధిక ద్రవ్యోల్బణం నుండి సామాన్య ప్రజలను రక్షించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని, అలాగే పేదలకు మరింత విస్తృతమైన భద్రతను అందించిందని ఆమె తెలిపారు. గిరిజనుల స్థితిగతులను మెరుగుపరిచేందుకు, వారిని ప్రగతి పథంలో భాగస్వామ్యమయ్యేలా ప్రోత్సహించేందుకు నిర్దిష్టమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె నొక్కి చెప్పారు.

ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి, మానవతా లక్ష్యాలను పెంపొందించడంలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రపంచ వేదికపై దేశం తన సముచిత స్థానాన్ని తిరిగి పొందడమే కాకుండా అంతర్జాతీయంగా తన స్థాయిని పెంచుకుందని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచ చర్చలను సరైన దిశలో రూపొందించడానికి జీ 20 అధ్యక్ష బాధ్యతలు ఇండియాకు ఒక అపూర్వ అవకాశం అని అమె అన్నారు.

జాతీయ విద్యా విధానాన్ని దార్శనికతతో కూడినదిగా అభివర్ణించారు. పురాతన విలువలను ఆధునిక నైపుణ్యాలతో మిళితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు. ఇది దేశంలో గొప్ప పరివర్తనకు దారితీస్తుందని అన్నారు.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన చంద్రయాన్-3 మిషన్‌ను ప్రశంసించిన రాష్ట్రపతి, దేశం చాలా ముందుకు వెళ్ళవలసి ఉన్నందున చంద్రుని మిషన్ దేశ భవిష్యత్తు అంతరిక్ష కార్యక్రమాలకు ఒక మెట్టు మాత్రమే అని అన్నారు. దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావడంలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల పాత్రను ఆమె ప్రశంసించారు. దేశంలో పరిశోధన, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత స్ఫూర్తిని పెంపొందించేందుకు వచ్చే ఐదేళ్లకు 50 వేల కోట్ల రూపాయలతో ప్రభుత్వం అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేస్తోందని ఆమె చెప్పారు.

తన ప్రసంగంలో, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను కూడా అమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సమస్యపై తక్షణ దృష్టి పెట్టాలని ప్రపంచ శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలను కోరారు. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు అసాధారణ వరదలను ఎదుర్కొన్నాయని, అదే సమయంలో, కరువును ఎదుర్కొంటున్న ప్రదేశాలు కూడా ఉన్నాయని అమె తెలిపారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. అంతర్జాతీయ సౌర కూటమికి భారత్ నాయకత్వం వహిస్తోందని, అంతర్జాతీయ హామీలను నెరవేర్చడంలో దేశం ప్రముఖ పాత్ర పోషిస్తోందని అమె అన్నారు.

మహిళా స్వాతంత్ర్య సమరయోధులు భావి తరాల మహిళలందరికీ స్ఫూర్తిదాయకమైన ఆదర్శాలను అందించారని, ఆత్మవిశ్వాసంతో దేశానికి, సమాజానికి సేవ చేయాలని అమె అన్నారు. దేశంలో మహిళల ఆర్థిక సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించామని, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరారు.

అమృత్ కాల్ గురించి రాష్ట్రపతి మాట్లాడుతూ, దేశం కొత్త తీర్మానాలతో అమృత్ కాల్‌లోకి ప్రవేశించిందని, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే దిశగా ప్రజలు ముందుకు సాగుతున్నారని అన్నారు. పౌరులందరూ తమ ప్రాథమిక విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని ఆమె కోరారు.

## ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటా

### - టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతుల పట్ల అసభ్యకరంగా మాట్లాడారనే ఆరోపణలతో.. తనపై కేసు నమోదు చేశారని టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం వెల్లడించారు. రైతులను ఉద్దేశించి మంత్రి కారుమూరి మాట్లాడటంపై తప్పు అని ప్రశ్నించినందుకే.. తనపై తణుకులో తప్పుడు కేసులు బనాయించారని అన్నారు.

ఈ ప్రభుత్వం చేసే అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నందుకు తనపై ఇప్పటివరకు 18 కేసులు పెట్టారని పట్టాభిరాం వెల్లడించారు. వాటన్నిటిని చట్ట పట్టరంగా ఎదుర్కొంటున్నామని ఆయన తెలిపారు. అంతకు ముందు తనకు తణుకు పోలీసులు 41A నోటీసు జారీ చేశారని పట్టాభి పేర్కొన్నారు. తనపై గతంలో అనేకసార్లు దాడులు జరిగాయని, ఆ దృష్ట్యా తనకు భద్రత లేనందున డీజీపీ ఆఫీసుకు వచ్చినట్లు తెలిపిన పట్టాభి తెలిపారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందని ఆరోపించారు. అక్రమ కేసులు పెట్టి భయపెట్టలేరన్న పట్టాభిరాం.. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. డీజీపీని కలిసిన వారిలో టీడీపీ నేతలు ఏలూరు ఇన్‌ఛార్జ్ బడేటి రాధాకృష్ణతో పాటు పలువురు నేతలు ఉన్నారు.

# ఉత్తరాంధ్రను దోచేస్తున్నారు

### జగన్ సర్కారుపై జనసేనాని ఆగ్రహం



అనకాపల్లి: ఉత్తరాంధ్ర భూములను దోచేస్తుంటే మాట్లాడేవాడు లేడని, స్థానిక ఎమ్మెల్యేలు కూడా వత్తాసు పలుకుతున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమ వారం మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. సోమవారం అనకాపల్లి జిల్లా విసన్నపేట భూములను సందర్శించిన పవన్ అనంతరం మీడియా తో మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువతకు ఉపాధి లేదని.. జాబ్ క్యాలెండర్ లేదని మండిపడ్డారు. వైసీపీ నేతలు అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ మాత్రం వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. వాల్టా చట్టం తుంగలోకి తొక్కారన్నారు. జనసేనాని మధ్యాహ్నం అనకాపల్లి నియోజకవర్గం బయ్యారం రెవెన్యూ డివిజన్ విస్సన్నపేట గ్రామంలో పర్యటించారు. ఇక్కడ అక్రమణలకు గురై, రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. విస్సన్నపేట గ్రామంలో అనుమతులు లేనిచోట రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇక్కడ ఉన్న 600 ఎకరాలు పోరంబోకు, దళితుల భూములని, అంతేకాదని, ఇది క్యాచ్‌మెంట్ ఏరియా అన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో రియాల్టీ వ్యాపారం ఎలా చేస్తారని ప్రశ్నించారు. తాను సీఎం జగన్‌కే చెబుతున్నానని, మధ్యలో వచ్చి మాట్లాడే మంత్రులను పట్టించుకోనన్నారు. సీఎంగా ఉంటూ ఆయన చేసే అవినీతిని బయట పెడతామన్నారు. ఈ అక్రమాలకు జగన్, రెవెన్యూ శాఖ, కలెక్టర్, అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులను ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించారు. ఇక్కడ దళితులకు ఇచ్చిన భూములు ఉన్నాయని, ఇక్కడ రోడ్లు ఎలా వేస్తారు? అని నిలదీశారు. అడ్డగోలుగా భూములను దోచేస్తుంటే కలెక్టర్ ఏం చేస్తున్నారన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లేదు.. జాబ్ క్యాలెండర్ లేదు... కానీ వేల కోట్లు దోచుకోవడానికి వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వెంచర్లు మాత్రం వేస్తారన్నారు. గ్రామాల్లో కనీసం రోడ్లు లేవని, కానీ ఇక్కడి రియల్ ఎస్టేట్ వెంచర్‌లో 100 అడుగుల రోడ్డు, హెలిప్యాడ్ ఉందన్నారు. దళితుల భూములు, సాగునీటి ప్రాజెక్టులు ఆక్రమించి రూ.13వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారన్నారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూములు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దీనిపై గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. స్థానిక రైతులు భూకుంభకోణంపై ఫిర్యాదు చేశారని, అందుకే దీనిని పరిశీలించేందుకు వచ్చినట్లు చెప్పారు.

చైతన్యరథం

# తాడికొండలో జనప్రభంజనంగా మారిన యువగళం

## దారిపొడవునా యువనేతకు అపూర్వ స్వాగతం | సొంత నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన యువనేత









జనగళమే

యువగళమై సాగుతున్న యువనేత నారా లోకేష్ పాదయాత్ర తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభంజనంలా మారింది. 184వరోజు యువగళం పాదయాత్ర రావెల శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పొన్నెకల్లు మీదుగా తాడికొండ అడ్డరోడ్డువద్ద కు చేరుకుంది. భోజనవిరామానంతరం తిరిగి ప్రారంభమైన పాదయాత్రకు సంఘీభావంగా వేలాదిమంది ప్రజలు తరలివచ్చారు. తాడికొండ పట్టణం జనసంద్రాన్ని తలపించింది. దారిదొడవునా పూలతివాచీ పర్చి, హారతులిస్తూ యువనేతకు జనం నీరాజనాలు పట్టారు. అమరావతి రాజధాని గ్రామాలనుంచి పెద్దఎత్తున ప్రజలు, రైతులు పాదయాత్రలో పాల్గొన్నారు. తాడికొండలో ప్రధాన రహదారి కిటకిటలాడింది.ఎటూ చూసినా వీధులన్నీ జనప్రవాహంగా మారాయి.భారీ గజమాలలతో యువనేతను సత్కరించారు. లోకేష్ ను చూసేందుకు ప్రజలు భవనాలపైకి ఎక్కారు. వివిధవర్గాల ప్రజలు పెద్దఎత్తున యువనేతను కలిసి సమస్యలు చెప్పుకున్నారు. యువనేత తో కరచాలనం చేసేందుకు మహిళలు, యువకులు, విద్యార్థులు పోటీ పడ్డారు. రాత్రి పొద్దుపోయాక యువగళం పాదయాత్ర మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. మంగళగిరి ఇన్ చార్జి నందం అబద్దయ్య, పార్టీనాయకులు పోతినేని శ్రీనివాసరావు తదితరుల నేతృత్వంలో యువనేతకు ఘనస్వాగతం లభించింది. అనంతరం యువనేత లోకేష్ నిడమర్రు విడిదికేంద్రానికి చేరుకున్నారు. 184వ రోజు యువనేత లోకేష్ 22.8 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2476కి.మీ.ల మేర పూర్తయింది.

- తాడికొండ















## దళితులపై జగన్మోసపురెడ్డిది కపట ప్రేమే!

నా ఎస్సీలు, నాఎస్టీలు, నా బీసీలు అంటూ దీర్ఘాలు తీస్తూ కపటప్రేమ చూపిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వాస్తవంలో మాత్రం ఆయావర్గాలను తీవ్ర నిర్లక్ష్యంచేస్తూ, తీరని అన్యాయం చేస్తున్నారని యువనేత లోకేష్ మండిపడ్డరు. తాడికొండలో సెల్ఫీ ఛాలెంజ్ విసురుతూ...ఈ ఫోటోలో కన్పిస్తున్నది తాడికొండలో మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల. గత టిడిపి ప్రభుత్వంలో దళిత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం తాడికొండతోపాటు గుంటూరు జిల్లాలో మరో 4చోట్ల సాంఘికసంక్షేమ శాఖ అధ్వర్యాన గురుకుల పాఠశాలలు నిర్మించాం. వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా పేద దళిత విద్యార్థుల కోసం ఒక్క స్కూలూ నిర్మించిన దాఖలాలు లేవు. గత నాలుగేళ్లలో అంబేద్కర్ విదేశీ విద్యతోపాటు 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి జగన్మోసపురెడ్డి అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



# అభివృద్ధి, సంక్షేమం సైకిల్‌కు రెండు చక్రాలు!

- జగన్ అధికారంలోకి వచ్చాక అన్నిరంగాలను దెబ్బతీశాడు
- పరిశ్రమలు పొరుగురాష్ట్రాలకు క్యూ కడుతున్నాయి
- ఆంధ్రులు తలదించుకునే పరిస్థితులు కల్పించారు
- అధికారంలోకి వచ్చాక ఆడిటర్లకు ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దు
- స్వేచ్ఛగా వృత్తినిపుణుల విధినిర్వహణకు అవకాశం కల్పిస్తాం
- ఆడిటర్లతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్







తాడికొండ: అభివృద్ధి, సంక్షేమం టీడీపీ సైకిల్‌కి రెండు చక్రాలు, అప్పులు చేసి సంక్షేమం చెయ్యడం కాదు. సంపద సృష్టించి సంక్షేమం పెద్ద ఎత్తున అమలు చేస్తాం. ఆగిపోయిన గ్రోత్ ఇంజిన్‌ని రీస్టార్ట్ చేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తాడికొండలో ఆడిటర్లతో నిర్వహించి ముఖాముఖి సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆడిటర్లు, సీఏలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి మా ఎంపీల ద్వారా కేంద్రం ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తాం. కరోనా కంటే జగనోరా వైరస్ ప్రమాదం. ఒక సీఎం పరిపాలన ప్రారంభించే ముందు మంచి పని మొదలు పెడతారు. కానీ జగన్ ప్రజా వేదిక విధ్వంసం తో మొదలు పెట్టాడు. జగన్ అన్ని రంగాలను దెబ్బ తీశాడు. మూర్ఖపు ముఖ్యమంత్రి దెబ్బకి అన్ని కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. నేను ఎంతో కష్ట పడి తెచ్చిన ఫాక్స్ కాన్‌ని జగన్ ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు తరిమేస్తున్నాడు.

**ఆడిటర్లు కూడా బాధితులే!**

జగన్ పాలనలో ఆడిటర్లు, సీఏ లు కూడా బాధితులే. ఆడిటర్లకి ఇప్పుడు పని లేని పరిస్థితి వచ్చింది. ఎంతో మంది ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. గతంలో ఏ సీఎం జగన్‌లా రాష్ట్రం పరువు తియ్యలేదు. ఇంత చెత్త పరిపాలన గతంలో ఎప్పుడూ చూడలేదు. ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 లో ఉండాలి అని కోరుకుంటాను. కానీ ఇప్పుడు సీఎంకి ఆ ఆలోచనే లేదు. అమర్ రాజా లాంటి కంపెనీని వేధించి తరిమేశాడు. ఇవ్వాల్సిన రాయితీలు ఇవ్వకుండా కంపెనీలను వేధిస్తున్నాడు. ప్రభుత్వాలు మారతాయి కానీ రాష్ట్రం శాశ్వతం. జగన్ నిర్ణయాల వలన భవిష్యత్తు తరాలు ఇబ్బంది పడతాయి. ఆంధ్రులు తల దించుకొని బ్రతికే పరిస్థితి వచ్చింది. మన రాష్ట్రంలోని పేపర్లు చూస్తే కక్ష సాధింపు, దాడులు, అత్యాచార వార్తలు కనిపిస్తాయి. పక్క రాష్ట్రాల పేపర్లు చూస్తే పెట్టుబడులు, రోజుకో కంపెనీ వచ్చింది అనే వార్తలు కనిపిస్తున్నాయి. వ్యవసాయంలో హార్టి కల్చర్ తో పాటు ఇతర పంటలు వేస్తేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.

**అభివృద్ధి ఆగకుండా సంక్షేమం!**

సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ. సంక్షేమంతో పాటు అభివృద్ధి మా నినాదం. అభివృద్ధి చక్రం సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి. సంపద సృష్టించి సంక్షేమం చేస్తాం. పేదరికం లేని రాష్ట్రం మా ఎజెండా. ఒకప్పుడు కంప్యూటర్ అన్నం పెడుతుందా? సైబర్ టవర్ వలన ఉపయోగం ఏంటి అన్నారు. ఇప్పుడు ఒక రాష్ట్రానికి సైబరాబాద్ దిక్సూచిగా మారింది. చంద్రబాబుగారి విజన్ వలన హైదరాబాద్ అభివృద్ధి చెందింది. మిగిలిన ముఖ్యమంత్రులు అభివృద్ధిని కొనసాగించారు. చంద్రబాబు గాడితప్పిన ఏపీని మళ్ళీ అభివృద్ధి పదంలో నడిపిస్తారు. మహా నగరాలు నిర్మించే అవకాశాలు ఏపిలో ఉన్నాయి. అభివృద్ధి చేసి ఉద్యోగాలు కల్పిస్తాం. శాసనసభలో ఇచ్చిన హామీలకే దిక్కు లేకుండా పోయింది. ప్రభుత్వం ఏ అంశం పైనా మాట్లాడటానికి వీలు లేదు. అడిగితే అవమానిస్తున్నారు.

**మైక్రోలెవల్ డెవలప్ మెంట్ మోడల్ తెస్తాం**

స్టాన్ఫోర్డ్‌లో చదువుకున్న నేను మంగళగిరిలో ఓడిపోయాను. క్వాలిఫికేషన్‌తో పాటు ప్రజలకు దగ్గర అవ్వడం కూడా ముఖ్యం. నిపుణులు కూడా ప్రజలకు దగ్గర అయ్యి సేవ చేస్తే రాజకీయాల్లో మంచి అవకాశాలు వస్తాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన మైక్రో లెవల్ డెవలప్మెంట్ మోడల్ తీసుకొచ్చి చిన్న నగరాలను కూడా అభివృద్ది చేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన ఇండస్ట్రియల్ పాలసీ తీసుకొస్తాం. వైసీపీ ప్రభుత్వ పాలసీ చెత్తగా ఉంది అందుకే ఒక్క కంపెనీ రాలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోపాటు కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొస్తాం. పెట్టుబడులు తగ్గించే విధానం తీసుకొస్తాం.

**మార్గదర్శిని పనిగట్టుకొని వేధిస్తున్నారు!**

మార్గదర్శి ప్రారంభించి 62 ఏళ్లు అయ్యింది. పారదర్శకంగా నడిపిస్తున్నారు. మార్గదర్శి నీ టార్గెట్ చేసి వేధిస్తున్నాడు జగన్. కనీసం ఒక్క డిపాజిటర్ ఫిర్యాదు చెయ్యకుండా వేధిస్తున్నారు. హెరిటేజ్‌ని కూడా వేధించారు. విజయసాయిరెడ్డి కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాశాడు. ఒక్క ఆరోపణ నిరూపించలేకపోయారు. జగన్ కక్ష సాధింపు చర్యలు వలన రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2014 నుండి 19 వరకూ 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయి అని వైసిపి ప్రభుత్వం శాసనసభ సాక్షిగా ప్రకటించింది. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం.

**ఎంఎస్ఎంఇలను ప్రోత్సహిస్తాం!**

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంఎస్ఎంఈ పరిశ్రమను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. టీడీపీ హయాంలో ఎంఎస్ఎంఈ కి ప్రత్యేక పాలసీ ఇచ్చాం. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎంఎస్ఎంఈ రంగాన్ని జగన్ చంపేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తాం. టీడీపీ పాలనలో కొన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసాం. బడుగు బలహీనవర్గాలకు చెందిన వారిని పారిశ్రామికవేత్తలుగా మార్చాలి అనేది టీడీపీ లక్ష్యం.

**ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దు చేస్తాం**

జగన్ ప్రభుత్వం ఆడిటర్లకు ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేస్తోంది. దానిని టీడీపీ అధికారంలోకి వచ్చిన రద్దు చేస్తాం. పన్నుల వ్యవస్థలో ప్రక్షాళన తీసుకురావాలి. పారదర్శకత తీసుకురావాలి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పీజీ వరకూ పాఠ్యాంశాలను ప్రక్షాళన చేస్తాం. జాబ్ రెడీ యూత్‌ని సిద్ధం చేస్తాం. ప్రభుత్వ వైద్య వ్యవస్థను కూడా బలోపేతం చేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరికి వేధింపులు లేకుండా స్వేచ్ఛగా ఆడిటర్లు వృత్తిని నిర్వహించుకునే అవకాశం కల్పిస్తాం.

**తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ...**

ఆడిటర్లు కూడా అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. వైసీపీ ప్రభుత్వానికి జవాబుదారీతనం లేకపోవడం వలన ఆడిటర్లు ఇబ్బందులకు గురి అవుతున్నాం. ఆడిటర్లు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాడారు. జీఎస్టీ ఫైలింగ్ లో ఉన్న కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు.





**ముఖాముఖిలో ఆడిటర్ల మాట్లాడుతూ...**

10 లక్షల కోట్ల రూపాయల అప్పుతో పరిపాలన జరుగుతుంది. పారదర్శకతలేని పాలన జరుగుతుంది. కార్పొరేషన్ల పేరుతో విపరీతంగా అప్పులు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఆడిటర్లపై పెనాల్టీలు, కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారు. మాకు సంబంధంలేని అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేసి జీఎస్టీ ఫైలింగ్‌లో ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారం చేయాలి. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అప్పులు చేసి సంక్షేమం చేస్తారా లేక సంపద సృష్టించి సంక్షేమం అమలు చేస్తారా? ఉద్యోగ అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. మళ్ళీ వారిని రాష్ట్రానికి తీసుకురావడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు. సీఏ లకు కూడా ఎమ్మెల్సీ ఇస్తే బాగుంటుంది. నిపుణులు ఉంటే రాష్ట్రానికి మంచి సలహాలు ఇచ్చే అవకాశం ఉంటుంది. జగన్ పరిపాలనలో ఎంఎస్ఎంఈలు దెబ్బతిన్నాయి. సబ్సిడీలు, రాయితీలు అందడం లేదు. పరిశ్రమలు పెట్టాలి అనుకునే వారు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాల వలన ఇండస్ట్రీ కన్సల్టెంట్స్ ఇబ్బంది పడుతున్నారు. ఆడిటర్లను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది. ఉగ్రవాదుల్లా ట్రీట్ చేస్తూ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. పన్నుల వసూళ్ల లో పారదర్శకత తీసుకురావాలి. పాత బకాయిలు ఉన్న వారికి వన్ టైం సెటిల్మెంట్ వ్యవస్థ తీసుకురావాలని కోరారు.





# విదేశీవిద్యను పునరుద్ధరించాలి

## తాడికొండ నియోజకవర్గ ముస్లింలు

తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో ముస్లింలు నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందించారు. విదేశీ విద్య పథకంలో భాగంగా గత ప్రభుత్వం పేద విద్యార్థులకు 10 లక్షలు సాయం అందించింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పథకాన్ని నామ రూపాలు లేకుండా చేసింది. టీడీపీ వచ్చాక విదేశీవిద్యను పునరుద్ధరించాలి. దుల్హన్ పథకానికి గత ప్రభుత్వం రూ.50 వేల ఆర్థికసాయం అందించింది.. దాన్ని కూడా ఈ ప్రభుత్వం ఆంక్షలతో అటకెక్కించింది. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి, ముస్లింలకు స్వయం ఉపాధి కల్పిస్తామని జగన్ మోసం చేశాడు. షాదీఖానాలు, మసీదుల నిర్మాణానికి, మరమ్మతులకు ఈ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు. రంజాన్ తోఫాను నిలిపేయడంతో పండగనాడు పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. మైనారిటీ కార్పొరేషన్‌ను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చంద్రన్నబీమా, దుకాన్ మకాన్ కార్యక్రమాలను పక్కనబెట్టింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వక్ఫ్ బోర్డుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

**ముస్లింలకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ముస్లింలపై వైసీపీ నేతల దాడులు పెరిగిపోయాయి. నర్సరావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణకోసం పోరాడిన ఇబ్రహీంను వైసిపి గూండాలు దారుణంగా నరికిచంపారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 65చోట్ల ముస్లింలపై వైసీపీ నేతలు దాడులకు పాల్పడితే ఒక్కరి పైన కూడా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. వక్ఫ్ బోర్డుకు చెందిన వేలకోట్ల రూపాయల ఆస్తులను వైసీపీ దొంగలు కొట్టేశారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు విదేశీ విద్యను తీసుకొస్తే, జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. టీడీపీ వచ్చాక మళ్లీ విదేశీ విద్యను అమలు చేస్తాం. టిడిపి హయాంలో దుల్హన్ పథకం కింద 32 వేల మంది ముస్లిం కుటుంబాలకు రూ.164 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించాం. వైసిపి ప్రభుత్వం వచ్చాక రకరకాల ఆంక్షలు విధించారు. ముస్లింలు సంతోషంగా పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశంతో యేటా 12 లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చాం. మైనారిటీలకు చెందాల్సిన రూ.5,400 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది. టిడిపి అధికారంలోకి రాగానే వక్ఫ్ బోర్డు ఆస్తులకు పటిష్టమైన రక్షణ కల్పిస్తాం. ముస్లింలపై దాడులకు పాల్పడ్డవారిని కఠినంగా శిక్షిస్తాం. ఇస్లామిక్ బ్యాంకు ద్వారా ముస్లింల ఆర్థిక స్వావలంబనకు కృషిచేస్తాం. గత ప్రభుత్వంలో ముస్లింలకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.















యువగళం పాదయాత్రలో పాల్గొన్న టీడీపీ నాలెడ్జ్ సెంటర్ సిబ్బంది

## తాగునీటికి ఇబ్బందులు:

**తాడికొండ నియోజకవర్గ ప్రజలు**

తాడికొండ అడ్డరోడ్డు వద్ద నియోజకవర్గ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.తాడికొండలో ప్రజలు తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హరిశ్చంద్రపురం నుండి కృష్ణానీళ్లు తాగునీరుగా వస్తున్నా..అవి సరిగా అందక ఇబ్బంది పడుతున్నాం. 3 రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయి.తాడికొండలో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక ఇబ్బంది పడుతున్నాము.వర్షం పడినప్పుడు మురుగునీరు వస్తుండటంతో రోడ్లపైనే నీరు నిలిచిపోతోంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటుచేసి మా సమస్యను పరిష్కరించాలి.

**ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు**

కృష్ణానది చెంతనే ఉన్నా తాడికొండ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవడం దురదృష్టకరం.తమను ఎన్నుకున్న ప్రజలకు గుక్కెడు నీళ్లు అందించలేని చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం.కేంద్రం ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు కేటాయించినా ఉపయోగించుకోలేని అసమర్థుడు జగన్.టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.రాజధానిలో భాగమైన తాడికొండ నియోజకవర్గంలో గతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తుగ్లక్ ప్రభుత్వం వచ్చాక రాజధాని పనులతో పాటు ఆ పనులు కూడా నిలిపేశాడు.టీడీపీ అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.సకల సౌకర్యాలతో రాజధాని గ్రామాలను అభివృద్ధి చేస్తాం.





# విషం, విద్వేషం, విధ్వంసం తప్ప విషయం లేని జగన్ !

అదవికి ఎన్నికలు జరిగితే చెట్లన్నీ గొడ్డలి గుర్తుకు ఓటు వేసాయట.గొడ్డలిని గెలిపించు కొంటె ఏమవుతుంది గొడ్డలి చెట్లు అన్నిటిని నరికి వేస్తుంది.అ చందంగానే అరాచకులను, విద్వేషకులను, అజ్ఞానులను, విషం నింపుకొన్నమతి స్థితిమితం లేని వారిని ఎన్నుకొంటె ఏమవుతుంది సమస్తం విధ్వంసమే. ప్రజా వేదిక, అమరావతి, పోలవరం, రహదారులు, పరిశ్రమలు, విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులు, పచ్చని చెట్లను, వ్యవస్థలను, ప్రజల జీవితాలను అన్నిటిని విధ్వంసం చేశారు. రాష్ట్రంలో చివరికి రోడ్ల పక్కన వున్న పచ్చని చెట్లను సైతం వదలకుండా ముఖ్యమంత్రి పర్యటనలు సందర్భంగా రోడ్ల పక్కన వున్న చెట్లను విచ్చలవిడిగా నరికి వేస్తున్నారు. అవసరం లేకున్నా ప్రధాన రహదార్లపై చెట్లను వరసబెట్టి నరికి వేస్తున్నారు. దశాబ్దాలుగా వున్నపచ్చని చెట్లని నరికివేయడం దుర్మార్గం. ఒక వైపు వాతావరణ మార్పులు దుష్పలితాలు మానవాళికి చేస్తున్న నష్టంతో విస్తృతంగా చెట్లను పెంచాలని పర్యావరణ వేత్తలు సూచిస్తుంటే మరో వైపు ముఖ్యమంత్రి పర్యటన పేరుతొ చెట్లను విచక్షణా రహితంగా నరికి వేస్తున్నారు. తమను సమర్థ వంతంగా పరిపాలించే నాయకులను ఎన్నుకోవడంలో ప్రజలు వేసిన తప్పటడుగులే వారికి శాపంగా పరిణమించాయి. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎవరైనా అధికారంలోకి రావచ్చు కానీ ప్రజల పేరు చెప్పి అధికారంలోకి వచ్చాక రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు బలి పెట్టారు. జనహితం లేని జగన్నాటకం ఆడి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుఅన్ని విధాలా అధోగతి పాలు చేశారు. అందమైన, ఆకర్షణీయమైన అబద్దాలు నమ్మి నెత్తిన పెట్టుకొన్నఅన్ని వర్గాల ప్రజలు ఆగమయ్యారు.జగన్మోహన్ రెడ్డి తన నాలుగున్నరేళ్ల పరిపాలనలో ప్రజలకు చేసిందేమిటో చెప్పుకోలేక ప్రతి పక్ష నాయకుదుపై వికృత మైన దాడులతో,అక్రమ కేసులతో పాలన సాగిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. నిజాలను అబద్దాలుగా,అబద్దాలను నిజాలుగా తల్ల కిందులు చెయ్యడం లో జగన్ రెడ్డికి ఎవ్వరూ సరిలేరు. భారత దేశంలో అవశేష రూపాలు ప్రదర్శించడంలో జగన్‌ను మించిన రాజకీయ నాయకుడు లేడు.తాను ఏం చేసినా పేద ప్రజల కోసమే అని నమ్మించడం కోసం అమాయక ప్రజల సైకాలజీని గుర్తించిన జగన్ రెడ్డి వంచనతో కూడిన రాజకీయం చేస్తున్నారు.

రాష్ట్ర అభివృద్దికి దోహదపడే ఆలోచనలు జగన్ రెడ్డిలో మచ్చుకు కూడా లేవు.అటువంటి ఆలోచన చెయ్యరు కూడా. ఎంత సేపు రాజకీయ ప్రత్యర్థులపై కేసులు పెట్టడం ఎలా? వారిని అణచి వెయ్యడం ఎలా? రాజకీయంగా లబ్ధి పొందడం ఎలా వంటి అంశాలపైనే ఆయన ఎక్కువగా ఆలోచిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం బటన్ నొక్కడానికి అవసరమైన నిధుల సమీకరణ కోసం దొడ్డి దారిన అప్పుల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి కంపెనీలు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసి భవిష్యత్ ఆదాయాన్ని కూడా కుదువ పెట్టి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. 25 ఏళ్ళ పాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని కుదువ పెట్టి అప్పులు చేస్తున్న జగన్ రెడ్డి,ప్రజల్లో సంతోషాన్ని నింపడం కోసమే మద్య నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పడం అంటే జన వంచనలో జగన్ రెడ్డి ని మించిన ఘనులు మరొకరు ఉన్నారా అని ప్రజలే తెలుసుకోవాలి. మద్యం ఆదాయాన్ని ఖజానాకు జమ చేయకుండా కార్పొరేషన్‌కు మళ్లించడం గతంలో ఎన్నడూ జరగలేదు. అసలు ప్రభుత్వంలో ఏం జరుగుతోంది? వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు ఏమవుతున్నాయి? అన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. జగన్ పాలనలో రాష్ట్రం ఎంతగా నష్టపోయిందో ఇప్పటికే చాలా మంది తెలుసుకున్నారు. ఇంకా తెలుసుకోలేని వారే ఆకలి, అవసరాలు తీర్చని తాయిలాలతో సంతృప్తి చెందుతున్నారు. ఇసుక, సిమెంట్, ఇనుము ధరలు, కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఆస్తిపన్ను, నిత్యావసరాల ధరలు, కూరగాయల ధరలు జనం నడ్డి విరుస్తున్నాయి. మరోవైపు చెత్త పన్ను, వాహన పన్నులు, మద్యం ధరలు, విపరీతంగా పెంచారు. మూర్ఖత్వ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిపోయిందన్న వాస్తవాన్ని గుర్తించకుండా తమ తప్పులను ఎత్తి చూపుతున్న, ప్రశ్నిస్తున్నవారిపై వికృతంగా విరుచుకు పడేందుకు రాష్ట్రమంతటా సైకోలను నియమించారు. రాష్ట్ర భవిష్యత్తు కంటే కుల, మతాలకు,ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చిరెచ్చగొట్టే తన మూకలను తయారు చేసుకోవడంలో మాత్రం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విజయం సాధించారు.

బటన్లు నొక్కడానికి మాత్రమే బయటకు వస్తూ తర్వాత తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై అధికారాన్ని ఆస్వాదిస్తున్నజగన్ రెడ్డికి రాష్ట్రం అభివృద్ధి అవసరంలేదు. రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తే ప్రజలు కూడా అభివృద్ధి చెందుతారు. కనుక రాష్ట్రం అభివృద్ధి అయితే ప్రజలు తనకు ఓటు బ్యాంకుగా ఉండబోరు. అధికారం దూరమవుతుంది. అందుకోసం ప్రజల మద్దతు కావాలి కనుక పేదలు,పేదలు గానే ఉండాలి. వారికి నవరత్నాల పేరిట డబ్బు పంచుతూ ఓటు బ్యాంకును భద్రం చేసుకోవాలన్న ఆలోచన జగన్ రెడ్డిది. దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి కూడా ఇంత ఆర్థిక విధ్వంసానికి పాల్పడి ఉండరు. వికృత విధానాలతో రాష్ట్ర భవిష్యత్తును అధోగతిపాలు చేస్తున్న జగన్‌రెడ్డిని అడ్డుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రశ్నించాల్సిన మేధావులు మనకెందుకులే అని మౌనంగా ఉండిపోతున్నారు.జగన్ దుష్పరిపాలన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినట్లు రాజ్యాంగ వ్యవస్థ కాగ్ స్పష్టంగా పేర్కొన్నది. ప్రభుత్వం ఇచ్చే గ్యారెంటీలను తనకు తానుగా పెంచు కుంటూ పోతు ఆర్థిక అరాచకానికి పాల్పదుతున్న జగన్ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయకపోతే రాష్ట్రంలో కనీవినీ ఎరుగని పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రభుత్వం పూర్తిగా దివాలా తీసి అప్పులు చెల్లించాల్సిన బాధ్యతను ప్రజలే నెత్తికి ఎత్తుకోవాల్సి ఉంటుంది. జగన్ రెడ్డి విపరీతంగా అప్పులు తెచ్చి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగాధంలో నెడుతున్నప్పటికీ రాష్ట్రంలో వున్న మేధావులు ఎందుకు నోరు తెరవడం లేదో అర్థం కావడం లేదు? తీవ్ర ఆర్థిక నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఆర్థిక విధ్వంసానికి పాల్పడుతున్నా ప్రశ్నించకపోవడం బాధ్యాతా రాహిత్యం. ఇప్పటికే ఇంటా బయటా రాష్ట్రం పరువుపోయింది.ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారం ప్రజలకే శాపమైంది.రాష్ట్రాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు తిరోగమన బాట పట్టాయి. అన్నీ వర్గాలను ,అన్నీ రంగాలను దెబ్బతీశారు. 2019 ఎన్నికల్లో జగన్ అండ్ కో సృష్టించిన విద్వేషపూరిత వాతావరణ ప్రభావానికి లోనైన ప్రజలు తమ భవిష్యత్తును తామే కూల్చుకున్నారు.కావునా రానున్న ఎన్నికల్లో కూడా కులాలు,ప్రాంతాలు మధ్య విషం,విద్వేషాలు రెచ్చగొట్టి అధికారం కాపాడుకోవాలని చూస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తస్మాత్ జాగ్రత్త?



యువగళం పాదయాత్రకు గుంటూరు జిల్లా తెలుగుయువత వినూత్న రీతిలో స్వాగతం పలికింది. ఆకాశంలో భారీ హాట్ ఎయిర్ బెలూన్ నుంచి పూలు చల్లుతూ నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన రావిపాటి సాయి కృష్ణ, తెలుగుయువత నేతలు.

## కాలినడకన వెళ్లే భక్తులకు చేతికర్ర.. నిర్దిష్ట సమయాల్లోనే అనుమతి

- భక్తుల రక్షణే తమకు ముఖ్యమన్న టీటీడీ చైర్మన్ భూమన
- మధ్యాహ్నం 2 గంటల వరకే పిల్లలకు అనుమతిస్తామని వెల్లడి
- నైపుణ్యం కలిగిన ఫారెస్ట్ సిబ్బందిని సెక్యూరిటీగా నియమిస్తామన్న టీటీడీ చైర్మన్
- దుకాణదారులు వ్యర్థపదార్థాలు బయటపారవేస్తే చర్యలు
- జంతువులకు తినడానికి భక్తులు ఏమీ ఇవ్వవద్దని సూచన



తిరుమల : తమకు భక్తుల రక్షణే ముఖ్యమని, ఇందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. భూమన అధ్యక్షతన టీటీడీ హైలెవల్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం భూమన మాట్లాడుతూ... భక్తులపై చిరుత దాడి ఘటనపై చర్చించినట్లు చెప్పారు. అలిపిరిలో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకే పిల్లలను అనుమతిస్తామని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అనుమతించబోమన్నారు. భక్తుల భద్రతకు నైపుణ్యం కలిగిన ఫారెస్ట్ సిబ్బందిని సెక్యూరిటీగా నియమిస్తామన్నారు. నడకమార్గంలో సాధుజంతువులకు తినడానికి భక్తులు ఏమీ ఇవ్వకూడదని, అలా ఇచ్చినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నడక దారిలోని దుకాణాదారులు వ్యర్థపదార్థాలను బయట పారవేస్తే చర్యలు ఉంటాయన్నారు.

భక్తుల భద్రత కోసం డ్రోన్లు వాడాలని నిర్ణయించినట్లు చెప్పారు. భద్రతపై భక్తులకూ అవగాహన కల్పిస్తామన్నారు. అలిపిరి, గాలిగోపురం, 7వ మైలురాయి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కాలి నడకన వెళ్లే ప్రతి భక్తుడికీ కర్ర ఇస్తామన్నారు. తిరుపతి - తిరుమల మధ్యలో 500 కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు గుంపులుగా వెళ్లాలని సూచించారు. నడక దారిలో బేస్ క్యాంపు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. మెట్ల మార్గంలో ఫోకస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఘాట్ రోడ్డులో సాయంత్రం ఆరు గంటల వరకే ద్విచక్రవాహనాలకు అనుమతి ఇస్తామన్నారు. పెద్దలకు రాత్రి పది గంటల వరకే నడకదారిలో అనుమతి ఉంటుందన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఇందుకు టీటీడీ సిద్ధంగా ఉందని, కానీ అటవీశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. అటవీశాఖ నిబంధనలు కఠినంగా ఉంటాయని గుర్తు చేశారు.

### బోనులో చిక్కిన చిరుత

అలిపిరి నడకమార్గంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. చిరుత ఇటీవల బాలికపై దాడి చేసి చంపేసిన విషయం తెలిసిందే. చిరుత దాడి చేసిన ప్రాంతంలోనే బోను ఏర్పాటు చేయగా అందులో చిరుత చిక్కింది.

### మరో ఐదు చిరుతలు

తిరుమలలో ఒక చిరుత బోనులో చిక్కుకోగా.. కెమెరాల్లో మరో ఐదు చిరుతలను గుర్తించినట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. నడకమార్గం సమీపంలోనే మరో 5 చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాల్లో గుర్తించామని, వాటిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. శేషాచలం అడవుల్లో ఆపరేషన్ చిరుత కొనసాగుతుందని, పట్టుబడ్డ చిరుతలను ఎస్వీ జూపార్క్‌కు తరలించనున్నట్లు చెప్పారు. ఇలాఉంటే ఇవాళ శ్రీవారి మెట్టు మార్గంలో ఎలుగుబంటి కనిపించింది.

### నడకదారిలో వైల్డ్ లైఫ్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తాం

తిరుమల నడకదారిలో వైల్డ్ లైఫ్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే తెలిపారు. నడకదారిలో మరిన్ని లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి 20 మీటర్ల దూరంలో సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలన్నారు. నడకదారిలో బోనులో చిక్కిన చిరుతకు డీఎన్ఏ పరీక్షలు చేసి, చిరుత మనిషిని తిన్నదా లేదా నిర్ధారిస్తామన్నారు. తిరుమల నడకదారిలో కంచె ఏర్పాటు చేసినా ఉపయోగం ఉండదని, చిరుత చెట్లను ఎక్కి కంచెను దాటగలదన్నారు. ఇప్పుడు బోనులో పడ్డ చిరుత పాపపై దాడి చేసింది ఒకటేనని పరీక్షలో తేలితే దాన్ని శాశ్వతంగా జూలో ఉంచుతాం. ఒకసారి మనిషిని తిన్న చిరుత మళ్లీ మనుషులపై దాడి చేసే అవకాశం ఉందని ఆమె చెప్పుకొచ్చారు.

# చిలకలూరిపేటలో పరాకాష్ఠకు మంత్రి రజిని అరాచకాలు

**- టీడీపీ మద్దతుదారు నామపత్రం తిరస్కరణపై న్యాయ పోరాటం: ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): చిలకలూరిపేట నియోజకవర్గంలో మంత్రి రజిని అరాచకాలు పరాకాష్ఠకు చేరాయని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. మా ఎస్సీలు, మా ఎస్టీలు, మా బీసీలు అంటూ సీఎం జగన్ పదే పదే ఊదరగొడుతుంటారని.. క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా చెంచు కులానికి చెందిన మహిళకు కనీసం వార్డులో పోటీ చేసేందుకు కూడా అవకాశం లేకుండా చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఎండుగుంపాలెం పంచాయతీ వార్డు ఉప ఎన్నికకు టీడీపీ మద్దతుదారు నామినేషన్ తిరస్కరణపై ప్రత్తిపాటి



తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి రజిని ఆదేశాలతో ఉద్దేశపూర్వకంగా టీడీపీ మద్దతుదారు నామపత్రం తిరస్కరించారని తెలిపారు. వైసీపీకి ఏకగ్రీవం చేసేందుకే వారితో అధికారులు, పోలీసులు కుమ్మక్కయ్యారని ప్రత్తిపాటి విమర్శించారు. అధికారుల ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించనున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తామని ప్రత్తిపాటి తెలిపారు. వార్డులో టీడీపీ మద్దతుదారు పోటీలో ఉంటే వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవనే కుట్రతో మంత్రి రజిని కోటమ్మను కిడ్నాప్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంగళగిరిలో నగరపాలక సంస్థ సిబ్బంది అత్యుత్సాహం

**- టీడీపీ ఫ్లెక్సీలు తొలగింపునకు యత్నం... అడ్డుకున్న టీడీపీ శ్రేణులు -**

మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అధికార పార్టీ శ్రేణులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. యువనేత లోకేశ్ పాదయాత్రను అడ్డుకు నేందుకు కుట్రలు పన్నుతున్నారు. తాజాగా మంగళగిరిలో లోకేష్‌కు స్వాగతం పలుకుతూ.. పార్టీ నేతలు పాదయాత్ర కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలను తొలగించేందుకు నగరపాలక సంస్థ సిబ్బంది యత్నించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు అడ్డుకున్నారు. దీంతో నగరపాలక సిబ్బంది, టీడీపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మంగళగిరి నగరపాలక సంస్థ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించడాన్ని వారు తప్పుబట్టారు. మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ శ్రేణులు ఫ్లెక్సీలు తొలగిస్తున్న సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఫ్లెక్సీలను తొలగించ మని ఎవరు చెప్పారంటూ నిలదీశారు. కావాలనే దుర్బుద్ధి తో వైసీపీ శ్రేణులు టీడీపీ ఫ్లెక్సీలను తొలగించేందుకు నగరపాలక సిబ్బం దికి ఆదేశాలు ఇచ్చా రంటూ ఆగ్రహించారు. టీడీపీ నేతల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక నగరపాలక సంస్థ సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోయారు.





ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ కార్పొరేషన్ కమిషనర్ శారదదేవి అనుమతి ఇవ్వని పరిస్థితి. ఈ విషయానికి సంబంధించి టీడీపీ నేతలను కలిసేందుకు కార్పొరేషన్ కమిషనర్ అనుమతి నిరాకరించారు. దీంతో ఎమ్మెల్యే ఆర్కే కమిషనర్ డౌన్ డౌన్ అనే నినాదాలతో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం దద్దరిల్లింది. భారీగా టీడీపీ శ్రేణులకు కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుంటున్నారు. దీంతో ఎలాంటి ఘటనకు చోటు చేసుకోకుండా పోలీసులు పెద్దఎత్తున మోహరించారు.




# అది సెక్రటేరియట్ కాదు..

**రుషికొండ నిర్మాణాలపై నాలుక మడతేసిన వైసీపీ!**



అమరావతి: విశాఖలోని రుషికొండపై జగన్ సర్కార్ చేపట్టిన నిర్మాణాలపై ఇప్పుడు విస్తృతంగా చర్చ, అంతకు మించి రచ్చ జరుగుతోంది. కొండపై ఏం నిర్మాణాలు చేపడుతున్నాం అనేదానిపై ప్రభుత్వం రోజుకో మాట మారుస్తోంది. టీడీపీ, జనసేన పార్టీల విమర్శలు, కోర్టుల్లో కేసులతో పెద్ద వివాదం నడుస్తోంది. ఇక సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నాయి. ఇంత రచ్చ జరుగుతున్న ఈ పరిస్థితుల్లో వైసీపీ తప్పులో కాలేసింది. అయితే ఆ తప్పును 24 గంటల్లో సరిచేసుకుంది కానీ.. ఈ లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. టీడీపీ, జనసేన పార్టీలు, నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ఐంతాట ఆడుకుంటున్నారు. ప్రకృతిని సర్వ నాశనం చేస్తూ ప్రభుత్వం ఇలా నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకూ సబబు అని కోర్టులకు వెళ్లడం, ప్రతిపక్ష పార్టీలు నిలదీయడంతో ఇది మరింత వివాదాస్పదంగా మారింది. ఇటీవల రుషికొండలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటించి, అక్కడ జరుగుతున్న నిర్మాణాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో మరోసారి ఇది హాట్ టాపిక్ అయ్యింది. కాగా మూడు రాజధానుల్లో వైజాగ్ ఒకటని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం...ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు జగన్.. విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించి రుషికొండపై సచివాలయం నిర్మిస్తున్నారు. దానిపై కూడా టీడీపీ దుష్ప్రచారం చేస్తోంది. ఇది చూస్తుంటే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందటం ఆ పార్టీకి ఇష్టం లేదనిపిస్తోంది.. అని శనివారం రాత్రి వైసీపీ అధికారిక ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అయితే.. వాస్తవానికి అక్కడ నిర్మిస్తున్నది సెక్రటేరియట్ కాదు. దీంతో నాలుక్కరుచుకున్న వైసీపీ.. వెంటనే ఆ ట్వీట్‌ను తొలగించేసింది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. లక్షలాది మందికి ఆ ట్వీట్ చేరిపోవడం, అంతకుమించి కామెంట్స్ రావడం.. కౌంటర్లు వచ్చేశాయి. దీంతో తప్పయిపోయిందని మరోసారి ట్వీట్ చేయాల్సిన పరిస్థితి వచ్చిపడింది.

**రెండోసారి ఇలా..**

మా అధికారిక ట్విటర్ ఖాతాలో రుషికొండపై సెక్రటేరియట్ నిర్మాణాలు జరుగుతున్నట్టుగా నిన్న చేసిన ట్వీట్‌లో పొరపాటున పేర్కొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్మాణాలు చేస్తున్నట్టుగా దీన్ని పరిగణనలోకి తీసుకోగలరు' అని వైసీపీ మరో ట్వీట్ చేసింది. వాస్తవానికి రుషికొండపై టూరిజం శాఖ ఆధ్వర్యంలో పలు నిర్మాణాలు జరుగుతున్నట్టు గతంలో హైకోర్టుకి రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన విషయం తెలిసిందే. అయితే అది సెక్రటేరియట్ అంటూ ఇప్పుడు చెప్పడం కొత్త వివాదాలకు దారితీసింది. అంటే హైకోర్టునే ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందా..అనే సందేహాలు వచ్చాయి. అయితే వెంటనే ఆ ట్వీట్‌ను డెలిట్ చేసి అధికారికంగా తప్పు దిద్దుకోవాలని ప్రయత్నం మొదలుపెట్టింది. రెండోసారి వివరణ ఇచ్చుకుంది. ఈ లోపే టీడీపీ ఆ స్క్రీన్ షాట్లను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తూ.. "ఈ ట్వీట్ ఎందుకు డిలీట్ చేశావ్ 'బుజ్జి కన్నా'? భయం వేసిందా.. ? సిగ్గేసిందా.. ? తాడేపల్లి నుంచి కోటింగ్ పడిందా..?' అని ఎద్దేవా చేస్తూ టీడీపీ ట్వీట్ చేసింది.

# సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ అవినాశ్ రెడ్డి

**- అప్రూవర్ దస్తగిరి మినహా అందరూ కోర్టుకు హాజరు**

**- తదుపరి విచారణను సెప్టెంబర్ 1కి వాయిదా వేసిన సీబీఐ కోర్టు**

హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ కోర్టుకు సోమవారం వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి హాజరయ్యారు. విచారణకు హాజరు కావాలంటూ సీబీఐ కోర్టు గత నెల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఆయన కోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ అవినాశ్ రెడ్డి, వైఎస్ భాస్కరరెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలపై సీబీఐ అధికారులు సీబీఐ కోర్టులో 145 పేజీల అనుబంధ ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు అప్రూవర్‌గా మారిన ఏ4 దస్తగిరి మినహా మిగిలిన అందరూ హాజరయ్యారు. చంచల్ గూడ జైల్లో ఉన్న భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్ లను కోర్టు ముందు పోలీసులు హాజరుపరిచారు. వీరందరి కంటే ముందు కోర్టుకు అవినాశ్ రెడ్డి హాజరయ్యారు. అప్పటికి మిగిలిన నిందితులు కోర్టుకు చేరుకోకపోవడంతో విచారణను కోర్టు కాసేపు వాయిదా వేసింది. అందరూ వచ్చిన తర్వాత విచారణను ప్రారంభించిన సీబీఐ కోర్టు తదుపరి విచారణను సెప్టెంబర్ 1కి వాయిదా వేసింది.



## యువగళం పాదాయత్రకు రాయపాటి అమృతరావు 2 లక్షల విరాళం

నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతు తెలుపుతూ రాయపాటి ఓవర్సీస్ ఛైర్మన్, తెలుగు విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు 2లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించారు. టీడీపీ సీనియర్ నేత రాయపాటి సాంబశివరావు సైతం యువగళం పాదయాత్రకు హాజరై తన సంఘీభావన్ని తెలియజేశారు.

# సీఎం పేషీ ఎవరి ఆధీనంలో ఉంది?

- ముఖ్యమంత్రి కార్యాలయంలో దొంగలు పడితే చిన్న విషయమా?
- డిజిటల్ సంతకం విషయంలో సీబీఐ విచారణ జరిపించాలి

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి కార్యాలయంలో దొంగలు పడి ప్రధాన అధికారుల పాస్వర్డ్ బయటకు రావడం దారుణమని, ఇంత పెద్ద స్కామ్‌లో చిన్న చిన్న ఉద్యోగులను అరెస్టు చేయడం సరికాదని, ఈ విషయంలో సీబీఐ విచాణ జరిపించాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సీఎం పేషీ జవహర్‌రెడ్డి కంట్రోల్‌లో ఉందా? దనుంజయ్‌రెడ్డి కంట్రోల్‌లో ఉందా? అని ప్రశ్నించారు. సజ్జల స్టార్ హోటల్‌లో కూర్చుని ముఖ్యమంత్రి కార్యాలయాన్ని శాసిస్తున్నాడని, హోటల్‌లో కూర్చుని ఫైల్ క్లియర్ చేసింది ఎవరు? ముఖ్యమంత్రి డిజిటల్ సంతకం విషయంలో 'కంచె చేను మేసింది' ఎన్ని ఫైళ్లు క్లియర్ చేశారు ? ఎన్ని కోట్లు చేతులు మారాయి? అని ప్రశ్నించారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్‌ఎస్‌జీ కమాండోలు ఉంటే దాడులు చేసి A1 చంద్రబాబు, A2 దేవినేని ఉమా, ఇతరులు 300 మందిపై తప్పుడు కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. యువగళం పాదయాత్రలో ఉన్న సూర్యప్రకాష్ పై సైతం కేసులు పెట్టడం విచిత్రంగా ఉందని, కనీస విచారణ కూడా లేకుండా పెద్ది రెడ్డి ఆదేశాలతో డీజీపీ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటున్నారు. సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కార్యాలయానికి రావడానికి వీలు లేదని, అలాంటిది సస్పెండ్ అయిన ఉద్యోగి సీఎం పేషీకి ఎందుకు వచ్చారు? అని దేవినేని ఉమా ప్రశ్నించారు. కొడాలి నాని తన ఆస్తులు కాపాడుకోవడం కోసమే టీడీపీపై, చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కొడాలి నానికి తగిన బుద్ధి చెబుతామన్నారు. యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఈనెల 19వ తేదిన కృష్ణా జిల్లాలోకి యువగళం పాదయాత్ర ప్రవేశిస్తున్న నేపథ్యంలో పార్టీ నేతలు హాజరై లోకేష్ కు స్వాగతం పలకాలని సూచించారు.

# ఇండియా విజన్ 2047 డాక్కుమెంట్‌ను విడుదల చేయనున్న చంద్రబాబు

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ నేతలు పిలుపు -



అమరావతి /విశాఖ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఈ మేరకు సాయంత్రం 4 గంటలకు రామకృష్ణ బీచ్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి పామ్‌బీచ్ హోటల్ వరకు జాతీయ జెండాతో సమైక్యత పాదయాత్ర ఉంటుందని టీడీపీ నేతలు వెల్లడించారు. చంద్రబాబునాయుడు పర్యటనలో దేశాభివృద్ధికి దోహదపడే ఫైవ్ స్ట్రాటజీస్ ఫర్ ఇండియా యాజ్ గ్లోబల్ లీడర్ పేరుతో ఇండియా విజన్-2047 డాక్యుమెంట్‌ను విడుదల చేయనున్నారని వారు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం విశాఖలో టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, పల్లా శ్రీనివాసరావు తదితరులు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 2.10 గంటలకు విశాఖపట్నం చేరుకుని., సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ర్యాలీలో పాల్గొననున్నారని తెలిపారు. అనంతరం సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో, మేధావులతో, యువతతో చంద్రబాబునాయుడు సమావేశం కానున్నారని వివరించారు. ఇది టీడీపీ కార్యక్రమం కాదని ప్రజల కార్యక్రమం కాబట్టి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నేతలు కోరారు.

# కేంద్రం ఇచ్చే వడ్డీ తానే ఇస్తున్నట్లుగా జగన్ గొప్పలు

తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శ



అమరావతి: డ్వాక్రా మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వడ్డీని తానిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి జగన్ చెప్పుకోవడం శోచనీయమని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత తప్పుబట్టారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సునీత మాట్లాడుతూ.. అప్పులపాలైన డ్వాక్రా మహిళలను ఉద్ధరించామని జగన్ చెప్పటం శుద్ధ అబద్ధమన్నారు. సంక్షేమం కోసం రూ.1లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెట్టామనడం అబద్ధాలలోకెల్లా అబద్ధం. రాష్ట్రం కోసం రూ. 7లక్షల 50 వేల కోట్లకు పైగా అప్పు చేసి రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారు. డ్వాక్రా మహిళల్ని ప్రపంచ పటంలో చూపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. గత ప్రభుత్వ హయాంలో 10 లక్షలకు పైగా రుణాలు తీసుకొని మహిళలు వారి కాళ్లపై వారు నిలబడేలా చంద్రబాబు చేశారు. ప్రస్తుతం రుణాలు తీసుకునేవాళ్ళను కోళ్లు, గేదెలు, గొర్రెలు తప్పనిసరిగా తీసుకోవాలి అని చెప్పడం బాధాకరం. మేము చెప్పిన చోట మాత్రమే తీసుకోవాలని ఏడీ, ఏపీఎంలు నిబంధనలు పెట్టటం సమంజసం కాదు. డ్వాక్రా మహిళల్ని ఓటు బ్యాంకుగా వాడకుంటున్నారే తప్ప వారికి సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం కాంక్షించడంలేదు. జగన్ పరిపాలనలో మహిళలు ప్రతిరోజు, ప్రతి క్షణం భయపడుతూ బతకాల్సి వస్తోంది. వైసీపీ సభలు, సమావేశాలకు రాకపోతే రుణాలు ఇవ్వమని భయపెట్టడం ఎక్కడి న్యాయమని సునీత ప్రశ్నించారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

గూడూరులో మహాశక్తి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న పాశం సునీల్ కుమార్

గూడూరు (చైతన్యరథం): టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పాశం సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నియోజకవర్గ పరిధిలోని కోట మండలం, కోట పట్టణం నందు స్థానిక నాయకులు శ్రీలక్ష్మి గిరిజన కాలనీ నందు ఏర్పాటు చేసిన మహాశక్తి - రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, జలీల్ అహ్మద్,శంసుద్దిన్, రాధాకృష్ణ రెడ్డి, రామయ్య,దారా సురేష్,తీగల సురేష్,మహాశక్తి నాయకులు మట్టం శ్రావణి రెడ్డి, గుండాల భారతి, తాళ్ళ సుబ్బమ్మ, సిద్ధపురెడ్డి పోలమ్మ, తాటిపర్తి రేవతి, సుధ, మల్లి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సాగునీరు అందించాలి... రోడ్డుపై బైఠాయింపు

- ఎండిపోతున్న పైర్లను పరిశీలించిన శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): సకాలంలో సాగునీరు అందించి పంటలను కాపాడాలని టీడీపీ జాతీయ కోశాధికారి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య డిమాండ్ చేశారు. సోమవారం జగ్గయ్యపేట నియోజ కవర్గం నందిగామ మండలం కొండూరు, రామిరెడ్డిపల్లి గ్రామాల మధ్య ఎండి పోతున్న వరి నారుమడులను ఆయన పరిశీలించారు. ఎండిపోతున్న పంటలను సకాలంలో నిరంధించి కాపాడాలని రైతులు, రైతు కూలీలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేరులో 1886లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించిన ఆనకట్టకు గత నెలలో కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పడిన గండ్లు వెంటనే పూడ్చి వత్స వాయి మండలంలోని పోలంపల్లి, లింగాల, ఆళ్లూరిపాడు, వేమవరం, పెను గంచిప్రోలు మండలంలోని, పెనుగంచిప్రోలు, ముచ్చింతల, అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు, వెల్లుర్తి పాడు, నందిగామ మండలంలో రామిరెడ్డిపల్లి, కొండూ రు, సోమవారం, మాగల్లు, రుద్రవరం, పల్లగిరి, గొల్లమూడి, తదితర గ్రామా లలో అధికారికంగా 15,000 ఎకరాలు అనధికారికంగా 5000 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారని, సరైన వర్షాలు లేక పంట ఎండిపోతుంద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగునీరు అందించాలని కోరారు.

# చరిత్రలో నిలిచిపోయేలా లోకేష్ యువగళం పాదయాత్ర



- సెంట్రల్ నియోజకవర్గంలో జరిగే పాదయాత్రను విజయవంతం చేయండి
- శ్రేణులకు టీడీపీ నేత బొండా ఉమా పిలుపు

విజయవాడ (చైతన్యరథం): ఈనెల 19న విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జరగబోయే నారా లోకేష్ యువగళం పాదయాత్రని విజయవంతం చేయాలని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడలో నిర్వహించిన సమావేశంలో టీడీపీ నేత కేశినేని చిన్ని, నాగుల్ మీరాతో కలిసి పాల్గొన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతుందన్నారు. పాదయాత్రలో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, యువత భవిష్యత్తు, విద్యార్థులకు ఉపాధి అవకా శాలు, మహిళలపై దాడులు, వృద్ధుల మీద అఘాయిత్యాలు, గంజాయి, మద్యంతో అవినీతి ప్రభుత్వం, ఇసుక మైనింగ్, మద్యం అవినీతి వ్యాపారాలతో ప్రజల సంపదను కొల్లగొట్టేటువంటి విధానాలను ఎండగడుతూ యువనేత ముందుకు సాగుతున్నారని అన్నారు. భవిష్యత్తు తరాలకి బంగారం లాంటి నవ్యాంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసేటువంటి విజన్ కలిగినటువంటి నేత నారా చంద్రబాబునాయుడుని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా శ్రేణులు పనిచేయాలన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘతన టీడీపీదే

**తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**



విజయవాడ (చైతన్యరథం): ప్రజా సంక్షేమ పథకాలు మొదటిగా ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానిదేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామోహన్ అన్నారు. సోమవారం 7వ డివిజన్ పరిధిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని గద్దె రామ్మోహన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను అందచేసి వివరించారు.

యువగళం పేరుతో నారా లోకేష్ నిప్పు మాదిరిగా మారి ప్రజల్లోకి వస్తుంటే వైసీపీ నాయకులు తట్టుకోలేక పారిపోతున్నారన్నారు. వైసీపీ నాయకులు మైండ్ గేమ్ ఆడాలని చూస్తున్నారని, 2009 ఎన్నికల సమయంలో నారా లోకేష్ ఆలోచనలతో నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టారని, ఆ సమయంలో సినీనటుడు చిరంజీవి కొన్ని ఓట్లను, లోక్ సత్తా పార్టీ కొన్ని ఓట్లను చీల్చడం వల్ల అప్పటి అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలైందన్నారు. ఇప్పుడు వైసీపీ ప్రవేశపెట్టినట్లు చెప్పుకొంటున్న నగదు బదిలీ పథకం లోకేష్ ఆలోచనల నుంచి ఎప్పుడో పుట్టిందన్నారు. ఏ ప్రజా సంక్షేమ పథకం ప్రవేశపెట్టాలన్నా అది టీడీపీతోనే సాధ్యమని చెప్పారు. యువగళం పాదయాత్రకు యువత నుంచే కాకుండా రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి లక్ష్మణరావు, పెనుగొండ శ్రీనివాస్, కె.దిలీప్ కుమార్, జమ్మళ్ళ సురేశ్, నందిగం రమాదేవి, రేపూడి విమలమ్మ, గుజ్జర్లపూడి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉష శ్రీచరణ్ ఇలాకాలో ఎస్సీ మహిళపై గ్యాంగ్ రేప్

**ఫిర్యాదు స్వీకరించని పోలీసులు**

**నిందితుల్లో వైసీపీ గ్రామస్థాయి నాయకులు**

అనంతపురం (చైతన్యరథం): మంత్రి ఉష శ్రీచరణ్ ఇలాకాలో ఎస్సీ మహిళపై గ్యాంగ్ రేప్. సొంత నియోజకవర్గంలో ఓ ఎస్సీ మహిళపై ఏడాదిగా అఘాయిత్యానికి పాల్పడుతురని, ఆ సమయంలో వీడియోలు తీస్తూ. ఆమెను బెదరగొట్టి పదేపదే లైంగిక దాడులకు పాల్పడేవారని, ఇక భరించలేని స్థితిలో బాధితురాలు అనంతపురం ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు.

ఎస్పీకి చేసిన ఫిర్యాదు మేరకు, కళ్యాణదుర్గం మండలం తూర్పుకోడిపల్లికు చెందిన బాధితురాలి భర్త మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. ఏడాది క్రితం ఆమె బహిర్భూమికి వెళ్లిన సమయంలో అదే గ్రామానికి చెందిన అగలి హరి, పెద్దపల్లి మధు, పెద్దపల్లి అభి, పెద్దపల్లి మహేశ్, గుడిసెట్టి రామాంజినేయులు అమెపై అత్యాచారం చేశారు. లైంగిక దాడిని సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. సొమ్మసిల్లిపడిపోయిన బాధితురాలి ముఖంపై నీరు చల్లి తట్టి లేపారు. ఆమెకు వీడియోలను చూపించారు. అత్యాచారం గురించి బయట పెడితే చంపేస్తామని బెదిరించారు. అప్పటి నుంచి ఆ వీడియోలను చూపించి బెదిరిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. మూడు నెలల క్రితం పెద్దపల్లి హరి అనే యువకుడికి ఈ విషయం తెలిసింది. అప్పటి నుంచి తనతో కలవాలని, లేదంటే జరిగిన విషయం బయటపెడతానంటూ వేధించేవాడు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ పెద్దపల్లి హరి బాధితురాలి ఇంట్లోకి ప్రవేశించాడు. తలుపులు వేసి ఆమెపై అత్యాచారానికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో వచ్చిన స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కానీ పోలీసులు సాయంత్రానికే అతన్ని ఇంటికి పంపారు. తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు కల్యాణదుర్గం ఎస్ఐ సుధాకర్‌కు ఆ మరునాడు ఫిర్యాదు చేశారు. అయినా కేసు కట్టలేదు. న్యాయం జరగకపోవడంతో బాధితురాలు ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీని ఆశ్రయించారు. వారి సాయంతో సోమవారం ఎస్పీని కలిశారు. పోలీసులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి డిమాండ్ చేశారు.

## నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన కోవెలమూడి రవీంద్ర



తాడికొండ (చైతన్యరథం): యువగళం సారధి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు తాడికొండ అడ్డరోడ్డు వద్ద గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర నేతృత్వంలో పశ్చిమ నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు స్వాగత ద్వారాలు ఆకట్టుకున్నాయి. ఉదయం కోవెలమూడి రవీంద్ర కార్యాలయం వద్ద నుండి భారీ వాహనాలతో యువగళానికి బయల్దేరి తాడికొండ అడ్డరోడ్డు చేరుకున్నారు. అనంతరం పాదయాత్ర అడ్డరోడ్డుకు చేరుకున్న వెంటనే జై లోకేష్ నినాదాలతో హోరెత్తించారు. పసుపు, మిర్చి, పత్తితో తయారు చేపించిన భారీ గజమాల ఆకట్టుకుంది. ఆ ప్రాంతానికి చేరుకున్న లోకేష్‌కు చందన దండ, శేష వస్త్రం కప్పి కోవెలమూడి రవీంద్ర స్వాగతం పలికారు.

## పైనాపిల్ దండతో లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన మన్నవ

**- సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వెల్లడి -**



గుంటూరు /తాడికొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అసమర్ధుడు జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని... పేద, మధ్యతరగతి ప్రజలు సుఖంగా జీవనం సాగించే పరిస్థితి లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకే నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారని, ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు. యువగళం పాదయాత్ర ఆదివారం తాడికొండ నియోజకవర్గంలో సాగుతున్న నేపథ్యంలో మన్నవ మోహనకృష్ణ తన అనుచరులు, పార్టీ శ్రేణులతో కలిసి సంఘీభావం తెలిపారు. ప్రత్యేకంగా రూపొందించిన పైనాపిల్ గజమాలతో లోకేష్‌ను మోహనకృష్ణ ఆహ్వానించారు. యువగళం జనగళంగా మారి ప్రకంపనలు సృష్టిస్తోందని, ఎన్ని కేసులు పెట్టినా అదరకుండా, బెదరకుండా లోకేష్ లక్ష్యం వైపు సాగుతున్నారని అన్నారు. పాదయాత్రకు విశేషమైన స్పందన లభిస్తోందని, 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అనంతరం రాజధాని రైతులతో జరిగిన అమరావతి ఆవేదన సభలో పాల్గొన్నారు.

## అధినేత చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

**- టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు -**



కొత్తపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 17వ తేదిన కొత్తపేట నియోజకవర్గంలో చేయబోయే పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. రావులపాలెం మండలం పరిషత్ కార్యాలయం సమీపంలో చంద్రబాబు నాయుడు బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. అధినేత నియోజకవర్గం చేయబోయే కార్యక్రమాలపై నాయకులతో చర్చించి, పర్యటన విజయవంతం చేయాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,నియోజకవర్గ క్లస్టర్ ఇంఛార్జ్‌లు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల ఆరోపణపై లైబ్రేరియన్‌కు దేహశుద్ధి

అనంతపురం: అనంతపురం కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నారనే ఆరోపణలపై లైబ్రేరియన్‌కు తల్లితండ్రులు దేహశుద్ధి చేశారు. సోమవారం విద్యాలయాన్ని చుట్టుముట్టిన విద్యార్థినుల తల్లితండ్రులు లైబ్రేరియన్ భానుప్రకాశ్ నాయక్‌ను చితకబాదారు. భానుప్రకాశ్ నాయక్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## రెండు రైళ్లలో దోపిడీ

నెల్లూరు: నెల్లూరు జిల్లాలో రెండు రైళ్లలో దోపిడీ జరిగింది. నెల్లూరు జిల్లా తెట్టు రైల్వే స్టేషన్ సమీపంలో సికింద్రాబాద్-చెన్నై ఎక్స్‌ప్రెస్ రైలులో ఎస్2, ఎస్4, ఎస్5, ఎస్6, ఎస్7, ఎస్8 బోగీల్లో దోపిడీ జరిగింది. అదే విధంగా సికింద్రాబాద్-తాంబరం చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎస్1, ఎస్2 బోగీల్లో దోపిడీ జరిగింది. ప్రయాణీకుల నుంచి నగదు, నగలు దుండగులు దోచుకుని పరారయ్యారు. దోపిడీ అనంతరం రైళ్లలో చైన్ లాగి దోపిడీ దొంగలు పరారయ్యారు.

## టీటీడీ బోర్డు చైర్మన్ నియామకంలో బీసీలకు మొండి చేయి



**- హుండీ మీద ఉన్న ధ్యాస భక్తుల భద్రతపై ఉంటే లక్షిత మరణించేది కాదు**

**- చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి**

చిత్తూరు (చైతన్యరథం): టీటీడీ చైర్మన్ పదవి అనేది రాజకీయ పునరావాస పదవి కారాదని, చైర్మన్ పదవీ కేవలం జగన్ తన సొంత సామాజిక వర్గానికి కేటాయించడం దుర్మార్గమని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మంపై నమ్మకం ఉన్నవాళ్లే టీటీడీ బోర్డు చైర్మన్ పదవికి న్యాయం చేయగలరని, నాస్తికుడైన వ్యక్తికి టీటీడీ చైర్మన్ పదవీ కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం 84 మందితో ధర్మకర్తల మండి నియామకం చేపట్టి కోర్టు మొట్టికాయలతో తన తప్పు సరిదిద్దుకుందన్నారు. రెండు పర్యాయాలు టీటీడీ బోర్డు చైర్మన్ వై.వి సుబ్బారెడ్డిని కొనసాగించి తదుపరి బీసీ నాయకుడైన జంగా కృష్ణమూర్తికి అవకాశం కల్పిస్తానని ఆశ కల్పించి చివరి నిమిషంలో భూమన కరుణాకర్ రెడ్డికి కేటాయించడం సరికాదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం బీసీలకు మొండి చెయ్యి చూపించిందన్నారు. నిధులు, విధులు,అధికారం లేని పదవులు బీసీలకు ఇచ్చి జగన్‌రెడ్డి బీసీలను మోసం చేస్తున్నారని రాష్ట్రంలోని బీసీలంతా దీన్ని గమనించాలన్నారు. నెల రోజుల క్రితం చిన్నారిపై దాడి చేసిన చిరుతను బందించి ఉంటే నేడు లక్షిత ప్రాణం పోయేది కాదన్నారు. హుండీ మీద ఉన్న ధ్యాస భక్తుల భద్రతపై ఉంటే బాగుండేదన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర యాదవ సాధికార కమిటీ కన్వీనర్ నాగేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న గన్నవరంలో యువగళం బహిరంగ సభ

- ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు



గన్నవరం (చైతన్యరథం): ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెల 19వ తేదిన ఎన్టీఆర్ జిల్లాలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా టీడీపీ నేతలు స్వాగత ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ నెల 21వ తేదిన గన్నవరంలో యువనేత లోకేష్ భారీ బహింరగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం పలువురు టీడీపీ నేతలు పరిశీలించారు. సభ జరిగే వేదికను పనులు పరిశీలించిన నేతలు యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీమంత్రి దేవినేని ఉమా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమా, కేశినేని చిన్ని, బోడె ప్రసాద్, నెట్టెం రఘురామ్, రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, పరుచూరి అశోక్ బాబు, యార్లగడ్డ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శుద్ధి జలాలు సరఫరా చేయాలి

- ప్రజలు త్రాగునీటి సమస్యలు పట్టించుకోరా?
- అధికారులపై మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మండిపాటు

గుంతకల్లు (చైతన్యరథం): ఇంటింటికి శుద్ధి జలాలు సరఫరా చేయాలని, ప్రజలకు త్రాగునీటి సమస్యలను అధికారులు పట్టించుకోరా? అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ప్రశ్నించారు. గుంతకల్లు మున్సిపాలిటీ ప్రజలు త్రాగునీటి కష్టాలతో ఇబ్బంది పడుతున్నారని టీడీపీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు, అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం అందజేసినా ఫలితం లేకపోవడంతో వాస్తవ పరిస్థితులు బాహ్య ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతో సోమవారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి గుంతకల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలించారు. అనంతరం సెల్ఫీ ఛాలెంజ్ ద్వారా వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ప్రజలు త్రాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడుతుంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. స్టోరేజ్ ట్యాంక్ లోకి నీళ్లు నింపకుండా



వదిలేయడంతో కలుషిత మురుగునీరు సరఫరా అవుతుందని ఫలితంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వెంటనే త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని లేదంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద వారి స్థలాల్లో రెడ్డివారి షాపింగ్ కాంప్లెక్స్‌లా?



- పేద వాడి స్థలాలను కబ్జా చేస్తున్న ద్వారంపూడి
- లబ్ధిదారులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): పేద వాడి స్థలాలను కబ్జా చేసిన కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తన అనుచరులు చేత షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించి దోచుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దుమ్ములపేట ప్రాంతం నందు పట్టాలు మంజూరు చేసిన ప్రాంతంలో సోమవారం కొండబాబు పట్టాదారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ హయాంలో దుమ్ములపేట ప్రాంతం నందు 2017లో భూమిలేని నిరుపేదలకు 347 పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు గృహ నిర్మాణం కోసం హౌసింగ్ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకొగా... హౌసింగ్ కార్పొరేషన్ ఆనాడు లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసిందని, 2019 ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులు నిలిచిపోయాయన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ పేదల భూములను దోచుకునేందుకు కుట్రల చేస్తోందన్నారు. సదరు భూమిపై లబ్ధిదారులు కోర్టులో కేసులు వేశారని, అయినా ఎమ్మెల్యే ద్వారంపూడి తన అనుచరలతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నాడని కొండబాబు మండిపడ్డారు. లబ్ధిదారులపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని, ఈ వ్యవహారంలో కాకినాడ పోర్టు సర్కిల్ ఇన్ స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, పడాల రామిరెడ్డిలు కూడా పాలుపంచుకోవడం బాధాకరమన్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఎరిపిల్లి రాము, తుమ్మల సునీత, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, కోమటి మసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర చందనం స్మగ్లర్లు, వేటగాళ్ల వల్లే పులుల బెడద!

- టీడీపీ నేత సుధాకర్ రెడ్డి ఆరోపణ

తిరుపతి (చైతన్యరథం): తిరుమల శేషాచలం అడువుల్లో ఎర్ర చందనం స్మగ్లర్లు, వేటగాళ్ల తాకిడి పెరగడం వల్లనే చిరుతలు, ఎలుగు బంట్లు జనాల మధ్యకు వస్తున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. మూడు రోజుల క్రితం పదేళ్ల అమ్మాయిని చంపేసిన చిరుత పులిని అటవీశాఖ వారు బోనులో బంధించారని చెప్పారు. అయితే ఆదివారం రాత్రి మెట్ల మార్గంలో ఎలుగు బంటి కనిపించిందని చెప్పారు. సోమవారం తెల్ల వారు జామున మరొక చిరుత భక్తులకు దగ్గరగా సంచరించి భయభ్రాంతులకు గురిచేసిం దని తెలి పారు. ఇటీవల ఒక బాలుడిని గాయ పరిచిన పులిని కూడా బోనులో బంధించారని తెలిపారు. అలాగే మరో ఐదు చిరుతలు ఏడో మైలు సమీపం లోని నాగాలమ్మ,నరసింహస్వామి గుళ్ళో సమీపం



లో సంచరించినట్టు అటవీశాఖ అధికారులు గుర్తిం చారని అన్నారు. అయితే వేల ఎకరాల విస్తీర్ణం ఉన్న దట్టమైన అడవులను వదలి పులులు, ఎలుగు బంట్లు జనం మధ్యకు రావడానికి కారణాలు అన్వేషించడంలో అధికారు లు విఫలం అవుతు న్నారని చెప్పారు. అడవుల్లో వేటగాళ్లు జొరబడి పులులకు ఆహారమైన జింకలు, కుందేళ్ళు, దుప్పులు, అడవి పందులు ఇతర వన్యప్రాణులను వేటాడుతున్నారని తెలిపారు . దీంతో జంతువులు ఆహారం కోసం మనుషుల మధ్యకు వస్తున్నాయని అన్నారు. అలాగే ఎర్ర చందనం స్మగ్లర్లు రాత్రుల్లో పేలుడు పదార్థాలు ఉపయోగించి పులులను భయపెడుతు ఉన్నారని చెప్పారు. అలాగే బ్యాటరీ లైట్లు, టార్చిలైట్లు వేసి చెట్లు నరకడం వల్ల కూడా పులులు భయపడి అడవి వదిలి పెట్టి బయటికి వస్తున్నాయని తెలిపారు. అడవులు తరగి పోవడం, అడవిలోని వన్య ప్రాణులు అంతరించి పోవడం ప్రధాన కారణం అన్నారు. అడవులు, వన్య ప్రాణులను కాపాడటానికి ప్రభుత్వము, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎర్ర చందనం స్మగ్లర్లు, వేటగాళ్లను కట్టడి చేయాలని కోరారు. అలా కాకుండా తిరుమల దారులు మూసి వేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని సుధాకర్ రెడ్డి చెప్పారు.

# అధినేత పర్యటనను విజయవంతం చేయడండి

శ్రేణులకు నిమ్మకాయల చినరాజప్ప పిలుపు



అంబేద్కర్ కోనసీమ జిల్లా (చైతన్యరథం): ఈ నెల 16వ తేదిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధినేత పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చినరాజప్ప మాట్లాడుతూ... ఈనెల 16వ తేదిన బుధవారం రాజమండ్రి ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మడికి దుళ్ళ మీదుగా మండపేట నియోజకవర్గంలో ప్రవేశించి మండపేట మండలంలోని ఏడిద గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం బైపాస్ రోడ్డు మీదగా రాజారత్న సెంటర్ కు చేరుకుని అక్కడి నుంచి రోడ్ షో ద్వారా వేగుళ్ళ వీర్రాజు సెంటర్ (కలువపువ్వు సెంటర్) కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన భవిష్యత్‌కు గ్యారంటీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ అనంతరం అలమూరు రోడ్డులో ఉన్న బాబు & బాబు కన్వెన్షన్ నందు రాత్రికి బస చేస్తారని రాజప్ప తెలిపారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని, దోపిడి, దౌర్జన్యమే లక్ష్యంగా వైసీపీ నేతలు పాలన సాగిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. జగన్ పాలన అ పార్టీ నేతలు, కార్యకర్తలకే నచ్చడం లేదని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గుర్తించి పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారని అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో మండల తెలుగుయువత అధ్యక్షులు కుంచె రామకృష్ణ అధ్వర్యంలో సుమారు 150 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి నెహ్రూ ఆహ్వానించారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ... రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏమి లబ్ధి చేకూరుతుందో చెప్పాలన్నారు. ధాన్యం కొనుగోలు కూడా ఇతర మిల్లులకు సిఫార్సు చేయడం తప్ప అక్కడ ఎరువులు కానీ మందులు కానీ లభ్యం కావడం లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తామన్నారు. 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి ఆదినారాయణ, బొల్లంరెడ్డి రామకృష్ణ, గ్రామ టీడీపీ అధ్యక్షులు అల్లం గోవిందు, దేవన వీరబాబు, అల్లం వెంకట రంగయ్య, చెల్లె వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## జగన్‌ను పదవి నుంచి తొలగించాల్సిన అవసరం ఉంది

**మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు**



నూజివీడు (చైతన్యరథం): జగన్‌ను పదవి నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని, నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 77వ స్వాతంత్ర దినోత్సవం దేశం మొత్తం జరుపుకుంటున్నా ఆంధ్రాలో మాత్రం గ్రామ స్వరాజ్యం మాయమైందని, పంచాయతీ ప్రథమ పౌరులు జాతీయస్థాయిలో తమ ఆవేదనను వెళ్లగొక్కుతున్నారన్నారు. పంచాయతీలు దొంగలు పడ్డారని తమకు రావలసిన నిధులను జగన్ దోచుకుపోయాడంటూ జాతీయస్థాయిలో ఢిల్లీలో పంచాయతీ ప్రథమ పౌరులు తమ ఆవేదనను వెళ్లబోసుకునే పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.

14, 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి రూ.8,500 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం పంచాయతీ నిధులకు కేటాయిస్తే జగన్‌రెడ్డి వాటిని దొడ్డి దారిన తన్నుకుపోయారని స్వపక్షానికి చెందిన సర్పంచులే ఆరోపిస్తున్నారంటే జగన్ దోపిడీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఫలితంగా గ్రామ అభివృద్ధి పూర్తిగా కుంటూ పడిపోయిందని గ్రామాలలో తాము చేసిన అభివృద్ధి చెప్పుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గ్రామ సచివాలయాలు ఆర్ బికే లు హెల్త్ సెంటర్లు అభివృద్ధిగా చూపుతున్న అధికార పార్టీ నాయకులు కనీసం నాలుగో వంతు భవనాలను పూర్తి చేయలేదన్నారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు ప్రధానంగా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

## టీడీపీ ప్రభుత్వంతోనే ప్రజాస్వామ్య మనుగడ

**మడకశిరలో మహాశక్తి రథయాత్ర ప్రారంభించిన గుండుమల తిప్పేస్వామి**



మడకశిర (చైతన్యరథం): దేశంలో ఏపీ మహిళలను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వ్యాఖ్యానించారు. సోమవారం మడకశిర మండలం గంగులవాయిపాళ్యం గ్రామంలో మహాశక్తి చైతన్యరథయాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పేదలను సంపన్నులను చేయడమే లక్ష్యంగా మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ముఖ్యంగా మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి మహిళాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. మరోవైపు యువగళం నిధి, అన్నదాత, ఇంటింటికి తాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**- నెల్లూరు మహాశక్తి రథయాత్ర ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి -**




నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని నెల్లూరు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని దొంతాలి గ్రామంలో నిర్వహించిన మహాశక్తి చైతన్యరథయాత్ర కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్ళపాక అనురాధతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ... గత ఐదేళ్లలో రాష్ట్రం అన్నీ రంగాల్లో వెనుకబడిపోయిందని, రాజధాని లేని రాష్ట్రంగా మారిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధిలోకి రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని అందుకు నిదర్శనం చంద్రబాబు మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకాలేనని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ మహిళా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొంతాలి గ్రామ సర్పంచ్ మల్లినేని రత్నమ్మ,మల్లినేని వెంకయ్య నాయుడు, మాజీ నీటి సంగం అధ్యక్షుడు రాచకొండ రమణయ్య, సంది మురళి, చంది సునీల్, మాజీ ఎం.పీ.టీ.సీ. తాళ్లూరి లక్ష్మమ్మ, తాళ్లూరి వెంకటరమణయ్య, తాళ్లూరి విజయ్, కోటపూడి సుబ్రమణ్యం, శ్రీపతిదయాకర్, బలు రంగయ్య, మల్లినేని శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పేరుతో ఇంత దోపిడీనా?

**- స్థలం కొనుగోళ్లలోనే రూ.10 కోట్ల కుంభకోణం**
**- నెల రోజుల్లో పట్టాలివ్వకుంటే పోరాటానికి సిద్ధమన్న వర్ల కుమార్ రాజా..**



పామర్రు (చైతన్యరథం): ఇళ్ల పట్టాల పేరుతో దోచుకోవడం తప్ప.. పేదల కు న్యాయం చేయాలనే కనీస ఆలోచన కూడా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు లేదని పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో పామర్రు పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో భూములు కొన్నారు. రైతుల నుండి ఎకరా రూ.15-18 లక్షలకు కొనుగోలు చేసి.. ప్రభుత్వానికి రూ.50 లక్షలకు అమ్ముకున్నారని దుయ్యబట్టారు. ఈ కొనుగోళ్లలో ఎమ్మెల్యే సుమారు రూ.10 కోట్లకు పైగా జేబులో వేసుకున్నాడని తెలిపారు. ఈ తతంగం మొత్తం జరిగి మూడున్నరేళ్లు గడిచినా.. ఇంత వరకు పేదలకు ఇళ్ల పట్టాలివ్వలేదు. ఇదేనా పేదలపట్ల జగన్ రెడ్డికి, ఎమ్మెల్యే అనిల్ కుమార్‌కి ఉన్న చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. పట్టణానికి సమీపంలోనే భూములు అందుబాటులో ఉన్నాగానీ అంత దూరంలో భూములు కొనడానికి ఎమ్మెల్యే అవినీతే కారణం. తన జేబులు నింపుకోవడ కోసం ఊరికి దూరంగా భూములు కొన్నారు. అయినా ఇంకా పట్టాలివ్వకుండా నాన్చుతూ పేదల్ని దగా చేస్తున్నాడని మండిపడ్డారు. నెల రోజులు గడువిస్తున్నాం.. ఆలోగా పట్టాలివ్వకుంటే ఎమ్మెల్యే అవినీతి మొత్తాన్ని లెక్కలతో సహా బయటపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పామర్రు టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బీసీ నాయకులు జన్ను శోభన్ బాబు, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, మచిలీపట్నం పార్లమెంటు తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరిపల్లి గణేష్, రాష్ట్ర తెలుగుయువత నాయకులు పొనుగంటి సందీప్, దగ్గుపాటి ఫణి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కేదరాశిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో దొంగ ఓట్ల నమోదుపై టీడీపీ మహాధర్నా

**- తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఉద్రిక్తత -**



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో వేలాదిగా దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారంటూ తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం టీడీపీ మహాధర్నా నిర్వహించింది. జీరో డోర్ నంబర్లతో చంద్రగిరి నియోజకవర్గంలో వేలాది మంది ఓటర్లు నమోదు కావడం పట్ల టీడీపీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. చంద్రగిరి టీడీపీ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి అధ్వర్యంలో టీడీపీ శ్రేణులు మహాధర్నా నిర్వహించారు. ఓటర్ వెరిఫికేషన్‌లో బీఎల్‌వోలు పాల్గొనకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లపై కలెక్టర్, ఆర్డీఓలకు లిఖితపూర్వక ఫిర్యాదు ఇచ్చినా పట్టించుకోలేదని ఆరోపించారు. నిరసనను అడ్డుకోవడానికి భారీగా పోలీసులు మోహరించటంతో తిరుపతి ఆర్డీవో కార్యాలయం దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

**- మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ నాయకుల పిలుపు -**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో మూడు రోజుల పాటు జరగనున్న యువగళం పాదయాత్రలో బీసీలు అంతా పాల్గొని జయప్రదం చేయాలని మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు కోరారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకరమ్మరావు, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావులు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో 15, 16, 17 తేదీలలో జరగనున్న యువగళం పాదయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు. మొదటి రోజు నారా లోకేష్ కు నిడమర్రులో అపూర్వమైన రీతిలో స్వాగతం పలకాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందని, అలాగే రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు కన్నెత్తి చూసేలా మంగళగిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాలపై రాష్ట్రంలో దాడులు విపరీతంగా పెరిగాయని, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. జగన్ నామినేటెడ్ పోస్టులన్నీ తమ సామాజికవర్గానికే కట్టబెట్టారని విమర్శించారు. రాష్ట్రంలోనే బీసీల అభివృద్ధి అభ్యున్నతికి పాటుపడిన ఏకైక పాలన నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడేనన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, మరలా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో వర్ష బీభత్సానికి 29 మంది మృతి

## శివాలయంపై విరిగిపడిన కొండచెరియలు | ఉత్తరాఖండ్‌లో రెండు రోజులు ఛార్‌ధామ్ యాత్ర నిలిపివేత



న్యూఢిల్లీ: హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీవర్షాలు బీభత్సం సృష్టిస్తోంది. భారీ వర్షాలకు తోడు కొండ చెరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ విధ్వంసాలు చోటు చేసుకుని గత రెండు రోజుల్లో కనీసం 29 మంది మృతి చెందారు. హిమాచల్ రాజధాని సిమ్లా సహా పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. సిమ్లా సమ్మర్ హిల్ ప్రాంతంలో కొండచరియలు జారిపడటంతో ఒక శివాలయం కుప్పకూలింది. శివాలయం ఘటనలో 9 మృతదేహాలను సహాయ సిబ్బంది వెలికితీశారు. శిథిలాల కింద ఇంకా15-20 మంది వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. సోలన్ జిల్లా కందఘాట్ సమీపంలోని మామ్లిగ్ వద్ద నివాసాలపై కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఏడుగురు మృతి చెందగా.. శిథిలాల కింద మరో ఇద్దరు చిక్కుకున్నారు. మండి జిల్లాలోని సంబల్ గ్రామంలో ఆకస్మిక వరదల్లో ఏడుగురు కొట్టుకుపోయి మృతి చెందారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పోస్ట్ గ్రాడ్యుయేట్ తరగతులతో సహా కొనసాగుతున్న అన్ని పరీక్షలను రద్దు చేయాలని నిర్ణయించారు.

బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండా ఉండాలని, సహాయ, పునరావాస కార్యకలాపాలు ముమ్మరం చేయాలని అధికారులను హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు ఆదేశించారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలన్నారు. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ సంక్షోభ సమయంలో రాష్ట్రాన్ని సంద ర్శించవద్దని ఆయన పర్యాటకులను అభ్య ర్థించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొండచరియలు విరిగి పడటం వల్ల రాష్ట్రంలో 700కు పైగా రోడ్లు మూసుకుపోయాయని, సిమ్లా, చండీగఢ్‌లను కలిపే జాతీయ రహదారిలో కీలకమైన భాగం పదేపదే కొండచరియలు విరిగి పడటం వల్ల ప్రభావితమైందని, అనేక వాహనాలు హైవే వెంట నిలిచిపోయాయని అధికారులు తెలిపారు.

రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థలు ఈరోజు మూసివేయబడ్డాయి. బియాస్, రంజిత్ సాగం, పాంగ్ డ్యామ్ పరివాహక ప్రాంతంలో చాలా చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కార్యాలయం అంచనా వేసింది. ఈ సీజన్‌లో కురుస్తున్న వర్షాల వల్ల రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.7,000కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 1,376 ఇళ్లు, 7,935 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

జూన్ 24న రుతుపవనాల ప్రభావం ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్‌ప్రదేశ్‌లో రుతుపవనాల ఉగ్రరూపం కొనసాగుతోంది ఇప్పటికి 260 మందికి పైగా మరణించారు.



### కప్పకూలిన డిఫెన్స్ కాలేజీ భవనం

ఆకస్మిక వరదల కారణంగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ డిఫెన్స్ కాలేజీ కుప్పకూలింది. మాల్‌దేవతా జిల్లాలో గఢ్వాల్ వద్ద హిమాలయాల సమీపంలో నది ఒడ్డున డెహ్రాడూన్ డిఫెన్స్ కాలేజీ ఉంది. సోమవారం ఒక్కసారిగా నది ఉధృతంగా ప్రవహించటంతో కప్ప కూలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవటంతో పెను విషాదం తప్పింది. ఐఐటీ. టెక్నికల్ కోర్సులతోపాటు, డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలకు ఇక్కడ శిక్షణ ఇస్తారు. భారీవర్షాల కారణంగా రాష్ట్రంలోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించటంతో ఇందులో ప్రస్తుతం విద్యార్థులెవరూ లేరు. 14,15 తేదీల్లో ఛార్‌దామ్ యాత్రను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో మరో 24 గంటలు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి వంటి పవిత్ర క్షేత్రాలకు వెళ్లే రహదారులు మూసివేశారు.గంగ, అలకనంద, మందాకిని నదులు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి.



## నీట్ పరీక్షలో ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య..

### మరుసటి రోజే తండ్రి కూడా ఆత్మహత్య



న్యూఢిల్లీ: నీట్ మెడికల్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేక పోయాననే మనస్తాపంతో 19 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు మరణాన్ని తట్టుకోలేక అతని తండ్రి కూడా మరుసటి రోజే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర ఘటన తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జగదీశ్వరన్ అనే విద్యార్థి 2022లో 12వ తరగతి పూర్తి చేసుకున్నాడు. 427 మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. అయితే డాక్టర్ కావాలనే కోరికతో వైద్య విద్య చదవాలని భావించాడు. దీంతో మెడికల్ సీటు కోసం నీట్ పరీక్ష రాశాడు. అందుకు కోచింగ్ కూడాతీసుకున్నాడు. కానీ ఉత్తీర్ణత సాధించలేక పోయాడు. మరోసారి ప్రయత్నించాడు. కానీ మళ్లీ నీట్‌పరీక్షలో ర్యాంకు రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపంతో చాలా రోజులుగా కుమిలి పోతున్న జగదీశ్వరన్ శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి తండ్రి సెల్వశేఖర్ ఫోన్ చేసినా స్పందించక పోవడంతో ఇంటికెళ్లి చూస్తే శవమై కనిపించాడు. దీంతో కొడుకు మృతి చెందాడనే బాధను సెల్వశేఖర్ తట్టుకోలేకపోయాడు. ఆ మరుటి రోజే ఆదివారం ఇంట్లో ఉరివేసుకుని చనిపోయాడు. ఈ ఘటన తమిళనాడు వ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

### స్పందించిన సీఎం స్టాలిన్

దీంతో ఈ విషాదకర ఘటనపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కూడా స్పందించారు. తండ్రి కొడుకుల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని, ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. అలాగే ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని నెలల్లో రాజకీయంగా మార్పులు వస్తే.. నీట్ అడ్డంకులు తొలగిపోతాయంటూ చెప్పుకొచ్చారు. అప్పుడు నేను సంతకం చేయను.. అనే వారుండరని పరోక్షంగా రాష్ట్ర గవర్నర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. జగదీశ్వరన్ కుటుంబాన్ని ఎలా ఓదార్చాలో తనకు అర్థం కావడం లేదని స్టాలిన్ అన్నారు. నీట్ బలి పీఠంపై ప్రాణాలు కోల్పోయిన వారిలో జగదీశ్వరన్ కూడా చేరాడని, ఇది అత్యంత దారుణమైన ఘటన అని సీఎం స్టాలిన్ తెలిపారు. కాగా నీట్ పరీక్షను తమిళనాడు ప్రభుత్వం మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే.

### కక్ష్య తగ్గింపు ప్రక్రియ విజయవంతం..

## వడివడిగా జాబిల్లి వైపు చంద్రయాన్-3

**16న మరోసారి కక్ష్య తగ్గింపు ప్రక్రియను చేపట్టనున్న ఇస్రో**

**చంద్రుడిపై 100 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి చేరనున్న అంతరిక్ష నౌక**

**23న చంద్రుడిపై దిగనున్న ల్యాండర్**



బెంగళూరు: చంద్రుడిపై పరిశోధనల కోసం పయనమైన చంద్రయాన్-3 వడివడిగా ముందుకు సాగుతోంది. జులై 14న ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ - 3.. సోమవారంతో నెల రోజుల రోదసీయానం పూర్తి చేసుకుంది. మరో 10 రోజుల్లో జాబిల్లిపై అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో చంద్రుడికి చంద్రయాన్-3 మరింత దగ్గరైంది. చంద్రయాన్-3 కక్ష్య తగ్గింపు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో ప్రకటించింది. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్, కమాండ్ నెట్‌వర్క్ నుంచి ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. దీంతో చంద్రుడుకి, వ్యోమనౌకకు మధ్య దూరం మరింత తగ్గింది. తదుపరి కక్ష్య తగ్గింపు ప్రక్రియను 16వ తేదీన ఉదయం 8.30కి చేపట్టనున్నట్లు ఇస్రో తెలిపింది. తద్వారా అంతరిక్ష నౌక.. చంద్రుడిపై 100 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి చేరనుంది. తర్వాత ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ వేరుపడనుంది. ఆ తర్వాత ఈనెల 23న చంద్రుడిపై ల్యాండర్ దిగనుంది. అంతా సజావుగా జరిగి, సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే.. రోవర్ తన పని ప్రారంభించనుంది.

## ఇన్‌స్టాగ్రామ్ ఫాలోయింగ్ విషయంలో గొడవ, భార్యను చంపేసిన భర్త

**ఇన్‌స్టాలో భార్యకు అత్యధిక ఫాలోవర్లు.. భర్తను బ్లాక్ చేసిన భార్య**

**ఈ విషయమై పలుమార్లు ఇరువురి మధ్య గొడవ**

లక్నో: ఉత్తర ప్రదేశ్‌లో దారుణం జరిగింది. లక్నోకు చెందిన 37 ఏళ్ల ఓ వ్యాపారవేత్త తన పిల్లల ముందే భార్యను హత్య చేసిన విషాద ఘటన చోటు చేసుకుంది. ఆదివారం పిల్లలతో కలిసి భార్యాభర్తలు అలాబయటకు వెళ్లారు. కారులోనే ఇరువురి మధ్య వాగ్వాదం జరిగి హత్యకు దారి తీసింది. వీరికి 12ఏళ్ల కూతురు, 5 ఏళ్ల కొడుకు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్యకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్కువమంది ఫాలోవర్లు ఉన్నారు. దీనికి తోడు ఆమె తన భర్తను ఇన్‌స్టాలో బ్లాక్ చేసింది. ఇందుకు సంబంధించి ఇరువురి మధ్య పలుమార్లు గొడవలు అయ్యాయి. దీనికి తోడు తన భార్యకు ఎవరితోనో వివాహేతర సంబంధం ఉందని భర్త అనుమానపడుతున్నాడు.ఈక్రమంలో ఆదివారం వారు తమ ఎస్‌యూవీ కారులో రాయ్‌బరేలికి బయలుదేరారు. అయితే మధ్యలోనే పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే వైపు కారును తిప్పాడు. ఈ సమయంలో వారి మధ్య వాగ్వాదం జరగగా.. గొంతు కోసి చంపేశాడు.పోలీసులు ఘటనాస్థలికి వచ్చిచూడగా హత్యవిషయం వెలుగుచూసింది. తమ ముందే తల్లిని చంపారని ఆపిల్లలు పోలీసులకు చెప్పారు. దీంతో భర్తను అరెస్ట్ చేశారు.

## త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన హిజ్బుల్ టెర్రరిస్టు తమ్ముడు



సోపోర్: స్వాతంత్ర్య దినోత్సవానికి యావద్దేశం సిద్ధమవుతుండగా కాశ్మీర్‌లో హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాది జావెద్ మట్టూ సోదరుడు రయీస్ మట్టూ సోపోర్‌లోని తన నివాసం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. భారతీయులుగా తాము గర్వపడతామని, ఎప్పటికీ భారతీయులుగానే ఉంటామని ఆయన చెప్పిన ఒక వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. కశ్మీర్ లోయలో భద్రతా సంస్థలు గాలిస్తున్న టాప్-10 ఉగ్రవాదుల జాబితాలో జావెద్ మట్టూ ఉండటం గమనార్హం. త్రివర్ణ పతాకం ఎగురవేయడం గర్వకారణంగా భావిస్తున్నానని, బహిర్గత శక్తుల ప్రభావం తమపై లేదని రయీస్ మట్టూ తెలిపారు. ఈ ప్రాం తంలో (కశ్మీర్) సానుకూల అభివృద్ధిని పరిగణలోకి తీసుకుని తన సోదరుడు కూడా పునఃపరిశీలన చేయాలని, ఎంచుకున్న మార్గం నుంచి వెనక్కి రావాలని కోరారు. పాకిస్థాన్‌పై విమర్శలు గుప్పిస్తూ, తాము ఎప్పుడూ భారతీయులుగానే గుర్తింపు పొందామని, భారతీయులుగానే కొనసాగుతామని నిశ్చితాభిప్రాయం వ్యక్తం చేశారు. సహజమైన భావోద్వేగంతోనే జాతీయ జెండాను ఎగురవేస్తున్నాను. ఇది పూర్తిగా నా ఇష్ట ప్రకారం చేస్తున్న కార్యక్రమం. ఎవరి ప్రభావానికి లొంగేది లేదు. మా భూమి భరతభూమి. ప్రపంచంలోని అన్నింటికంటే మాతృభూమి మాకు మిన్న. ఇక్కడే పుట్టిపెరిగాం. ఇక్కడి అందమైన ప్రకృతి, లోయలతో మమేకమవుతాం. ఇక్కడ ప్రగతి, పురోగతి చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ అగస్టు 14న నాకు చాలా ప్రత్యేకం. నా షాపు తెరిచాను. గతంలో రాజకీయ శక్తుల వల్ల ఇక్కడ అభివృద్ధికి అనేక అవరోధాలు తలెత్తేవి. 2009లో నా సోదరుడు తాను ఎంచుకున్న మార్గంలో వెళ్లిపోయాడు. అప్పట్నించి సమాచారం లేదు. ఇప్పటికీ నా సోదరుడు బతికి ఉంటే, తన ఆలోచనను మార్చుకుని తిరిగిరావాలని కోరుకుంటున్నాను. పరిస్థితులు మారాయి. పాకిస్థాన్ శక్తిహీనం అయింది. మేము నిజమైన భారతీయులుగా మా మాతృభూమిలోనే జీవనం సాగిస్తాం" అని రయీస్ మట్టూ తెలిపారు.



# దుబాయ్‌లో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దుబాయ్: దుబాయ్‌లో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణకు దిగ్గజ బుర్జుమాన్ మాల్‌తో భారత కాన్సులేట్ జనరల్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ మాల్ లో భారతదేశ ఘన వారసత్వాన్ని చాటేలా ఆకర్షణీయమైన ప్రదర్శనలను నిర్వహించనున్నారు. భారతీయ కళలు, వారసత్వాన్ని చాటిచెప్పే మూడు రోజుల కార్యక్రమం 'భారత్ ఉత్సవ్' దుబాయ్‌లో ప్రారంభమైంది. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగే ఈ ఉత్సవంలో దేశంలోని విభిన్న సాంస్కృతిక కళలను ప్రదర్శిస్తారు.

తొలిరోజు రోజు అన్ని భారతీయ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే కళాకృతులను ప్రదర్శిస్తారు. ఈ ఉత్సవంలో భారతదేశ శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు కూడా చోటు చేసుకుంటాయి. భారతీయ కాన్సులేట్ జనరల్ ఆమోదంతో పండుగకు అదనపు ప్రాముఖ్యత, ప్రాధాన్యత వచ్చింది. ఆ ఉత్సవాల ప్రధాన లక్ష్యం భారతీయ సాంస్కృతిక శోభను హైలైట్ చేయడం. విభిన్న కళాత్మక వ్యక్తీకరణలకు వేదికను అందించడం. భారతీయ శాస్త్రీయ సంగీత ప్రదర్శనల నుండి సాంస్కృతిక ప్రదర్శనల వరకు... ఆహూతులకు మర్చిపోలేని అనుభూతిని అందిస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడమే కాకుండా, కళాత్మక వ్యక్తీకరణలతో సరిహద్దుల దాటి ప్రజలను ఎలా ఏకం చేయవచ్చో కూడా భారత్ ఉత్సవ్ చాటి చెప్పనుంది.

## నేడు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే ఇతర దేశాలు

న్యూఢిల్లీ: ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం. ఎన్నో త్యాగాలు, ఎన్నో వీరోచిత పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చింది. కానీ ఆగస్టు 15న మనతో పాటు రిపబ్లిక్ ఆఫ్ కాంగో, దక్షిణ కొరియా, ఉత్తర కొరియా, బహ్రెయిన్, లిక్టెన్‌స్టెయిన్ కూడా స్వాతంత్ర్యం పొందాయి.

కాంగో: రిపబ్లిక్ ఆఫ్ కాంగోని కాంగో బ్రజ్జావిల్లే అని కూడా అంటారు. ఈ దేశం 1960 ఆగస్టు 15న ఫ్రాన్స్ నుండి స్వాతంత్ర్యం పొందింది.

దక్షిణ కొరియా, ఉత్తర కొరియా:

ఆగష్టు 15, 1945న, కొరియన్ ద్వీపకల్పం జపాన్ నుండి స్వాతంత్ర్యం పొందింది. తర్వాత రెండు దేశాలుగా విడిపోయింది. దక్షిణ కొరియా, ఉత్తర కొరియా ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయి.

లిక్టెన్‌స్టెయిన్: లీచ్‌టెన్‌స్టెయిన్ యూరోపాలోని ఒక చిన్న దేశం. ఈ దేశం స్విట్జర్లాండ్ మరియు ఆస్ట్రియా మధ్య ఉంది. ఈ దేశం 1866 ఆగస్టు 15న జర్మన్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. అయితే ఆగష్టు 15, 1940 వరకు దేశం అధికారికంగా స్వతంత్రంగా ప్రకటించబడలేదు.

బహ్రెయిన్: పర్షియన్ గల్ఫ్ దేశమైన బహ్రెయిన్ 1971 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. కానీ ప్రతి దేశానికి సాంస్కృతిక మరియు భౌగోళిక ప్రత్యేకత ఉంటుంది. పైన పేర్కొన్న ఐదు దేశాలతో పాటు భారతదేశం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకు సాగుతోంది.

## హవాయి ద్వీపంలో 100 దాటిన కార్చిచ్చు మరణాలు

హవాయి: అమెరికాలోని హవాయి ద్వీపంలోని రిసార్టుల పట్టణం లహైనాలో చెలరేగిన కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 100 దాటిందని అధికారులు తెలిపారు. ఒక శతాబ్ద కాలంలో అమెరికాలో నమోదైన అత్యంత ఘోరమైన కార్చిచ్చుగా దీనిని పరిగణిస్తున్నారు. రానున్న రోజుల్లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఐ కార్చిచ్చులో 2,200కు పైగా భవనాలు ధ్వంసమయ్యాయి. 550 కోట్ల డాలర్లకు పైగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. వేలాది మంది ఇళ్లు లేక నిరాశ్రయులయ్యారు. కాగా జరిగిన నష్టం పట్ల అమెరికాలోని భారత రాయబార కార్యాలయం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. అమెరికాకు సంఘీభావం తెలిపింది.

# కెనడాలో ఉత్సాహంగా తెలుగు సంఘం సమ్మర్ పిక్నిక్



టొరంటో: కెనడాలో మాల్టన్‌లోని పాల్ కాఫీ పార్క్‌లో గ్రేటర్ టొరంటో ఏరియా లోని తెలుగు సంఘం ఎంతో ఉత్సాహంగా సమ్మర్ పిక్నిక్ జరుపుకుంది. చుట్టుపక్కల నగరాల నుండి వందలాది తెలుగు కుటుంబాలు రోజంతా సమ్మర్ పిక్నిక్ వేడుకలలో ఆనందంగా గడిపాయి. ఇందులో పిల్లలు, పెద్దలు, జంటల కోసం వివిధ ఆటలు నిర్వహించారు. కెనడాలోని తెలుగు ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఎంతో వేడుకగా నిర్వహించారు. ఈ సమయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తెలుగు కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ టొరంటోతో తమ అనుబంధాన్ని పంచుకున్నారు. కుటుంబ వినోదం, అనేక రకాల సౌత్ ఇండియన్ ఫుడ్ ఐటమ్స్‌తో పూర్తయిన ఈవెంట్‌ని విజయవంతంగా నిర్వహించడం పట్ల హాజరైన వారు ప్రశంసించారు. తెలుగు కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ టొరంటోకి చెందిన అతిథులు, సభ్యులు, కుటుంబాలు,స్నేహితులకు స్వాగతం పలికేందుకు వేదికను అందంగా అలంకరించారు. ఈవెంట్ దోసె పార్టీతో ప్రారంభమైంది, ఇక్కడ తాజాగా వండిన దోసెలను ది నీలగిరిస్ రెస్టారెంట్ అందించింది. ప్రతి ఒక్కరు అన్ని రకాల దోసెలను బాగా ఆస్వాదించారు. తదనంతరం, ప్రామాణికమైన సాంప్రదాయ దక్షిణ భారత ఆహారం కోసం వంట సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అందరూ కలిసి వంటలు చేస్తూ, పాల్గొన్న వారందరూ ఆనందంగా గడిపారు. అదే సమయంలో, తెలుగు సంఘం కార్యదర్శి ప్రవళిక కూన ఆధ్వర్యంలో పిల్లల కోసం ఆటలు నిర్వహించారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. మధ్యాహ్న భోజనంలో వివిధ రకాల తాజాగా వండిన సంప్రదాయ వంటకాలు అందించారు. హాజరైన వారు వివిధ రకాల ఆహారాన్ని ఆస్వాదించారు.

# విదేశీయులకు ఎవరెస్ట్ అధిరోహణ రుసుమును పెంచనున్న నేపాల్



ఖాట్మండు: ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు అనుమతి కోరే విదేశీ యాత్రికుల రాయల్టీ రుసుమును 4000 డాలర్లు పెంచి, 15000 డాలర్లు చేయనున్నట్లు నేపాల్ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈ పెంపుదల 2025 నుంచి అమల్లోకి వస్తుందని ప్రకటించారు. 8,848.86 మీటర్ల ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు ప్రస్తుతం విదేశీ పర్యాటకులు 11,000 డాలర్ల వరకు రాయల్టీ రుసుమును చెల్లిస్తున్నారు. నేపాలీ పర్వతారోహకులకు ఈ రుసుము 75,000 నేపాలీ రూపాయలుగా ఉంది. నేపాల్ ప్రభుత్వం గతంలో 2015 జనవరిలో రాయల్టీ రుసుమును సవరించింది. అయితే, పెంచిన రుసుము ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిన తరువాత అమలులోకి వస్తుందని పర్యాటక శాఖ అధికార ప్రతినిధి యువరాజ్ ఖతివాడ తెలిపారు. 2015కి ముందు, గరిష్టంగా 15 మంది వ్యక్తులు ఉండే టీమ్‌కి ఒక్కొక్కరికి 10,000 డాలర్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. కానీ గ్రూపుల వారీ పద్ధతిని నిలిపివేశారు. ప్రతి విదేశీ పర్వతారోహకుడు 11,000 డాలర్లు చెల్లించేలా చేశారు. అయితే ప్రభుత్వం మరో కొత్త నిబంధనను అమలు చేస్తోంది. పర్వతం ఎక్కేటప్పుడు ఎవరైనా చనిపోతే, వారి మృతదేహాలను పర్వతాల నుండి తిరిగి తీసుకురావాలి.

పర్వతప్రాంతాల్లో మరణించిన వారికి బీమా సౌకర్యం ఉన్నప్పటికీ మృతదేహాలను అక్కడే వదిలేస్తున్నారు. ఎవరెస్ట్‌పై ఇలాంటి విషాద ఘటనలను దృష్టిలో ఉంచుకుని కొత్త నిబంధనను అమలు చేస్తున్నారు. ఈ సంవత్సరం పర్వతారోహణ సీజన్‌లో, నేపాల్ వైపు నుండి పర్వతాన్ని అధిరోహించిన దాదాపు 17 మంది పర్వతారోహకులు మరణించారు. గత విపత్తులలో, ముఖ్యంగా ఏప్రిల్ 2014లో హిమపాతం కారణంగా, 16 మంది నేపాల్ షెర్పా గైడ్‌లు ప్రాణాలు కోల్పోయారు. మరుసటి సంవత్సరం, నేపాల్‌లో సంభవించిన భూకంపం ఎవరెస్ట్ బేస్ క్యాంపు వద్ద హిమపాతానికి దారితీసింది, సుమారు 20 మంది మరణించారు. ఎత్తైన పర్వత శిఖరాల నుండి మృతదేహాలను క్రిందికి తీసుకురావడానికి అసాధారణ వాతావరణం కారణంగా చాలా శ్రమ, ప్రమాదాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది.

# పాక్‌లో చైనా ఇంజినీర్లు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై ఉగ్రదాడి..

### - 2 గంటల పాటు భీకర కాల్పులు -

- గ్వాదర్ పోర్టు సమీపంలో దాడిచేసిన ఉగ్రవాదులు
- బుల్లెట్ ప్రూఫ్ వాహనాల్లో వెళ్తోన్న 23 మంది ఇంజినీర్లు
- దాడికి పాల్పడినట్లు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ



ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని చైనా ఇంజినీర్లు ప్రయాణిస్తోన్న వాహన శ్రేణి బలూచ్ వేర్పాటువాదులు మెరుపుదాడికి పాల్పడ్డారు. ఏడు వాహనాల్లో 23 మంది చైనా ఇంజినీర్లు గ్వాదర్ పోర్టుకు వెళ్తుండగా ఆదివారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) వేర్పాటువాదులు గ్రనేడ్లు విసిరి, తుపాకులతో కాల్పులు జరిపారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కావడంతో చైనా ఇంజినీర్లు అదృష్టవశాత్తూ చిన్న గాయాలతో బయటపడ్డారు. స్థానికంగా ఉన్న ఫకీర్ కాలనీ వంతెనపైకి కాన్వాయ్ చేరుకోగానే రెబల్స్ కాల్పులు జరిపారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన మజీద్ బ్రిగేడ్ ప్రకటన విడుదల చేసింది. దాదాపు రెండు గంటల పాటు తీవ్రవాదులు, సైన్యం మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఒక చైనా ఇంజినీరు.. భద్రతా సిబ్బంది ఒకరు గాయపడినట్లు సమాచారం. దాడికి పాల్పడిన ఇద్దరు ముష్కరులను సైన్యం మట్టుబెట్టింది. పాక్ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజే ఈ దాడి జరగడం గమనార్హం. తాజా దాడులతో గ్వాదర్ పోర్టుకు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. ఈ ఘటనతో పాక్‌లోని చైనా రాయబార కార్యాలయం అప్రమత్తమైంది. బలూచిస్థాన్, సింధ్ ప్రావిన్సుల్లోని చైనా పౌరులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇళ్లలోనే ఉండాలని హెచ్చరించింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని సైనిక ప్రజాసంబంధాల విభాగం వ్యాఖ్యలను ఉటంకిస్తూ పాకిస్థాన్ అధికారిక రేడియో ప్రకటన చేసింది. కాగా, పాక్‌లోని చైనా పౌరులు లక్ష్యంగా దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో ఇవి పెరుగుతూ ఉన్నాయి. ముఖ్యంగా గ్వాదర్ పోర్టుపై చైనా పెత్తనాన్ని సహించలేకపోతున్నారు. గతేడాది మేలో ఓ మహిళ కరాచీలోని విశ్వవిద్యాలయం సమీపంలో చైనీయులు ప్రయాణిస్తున్న బస్సుపై ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ దాడి వెనుక బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ హస్తం ఉందని వెల్లడయ్యింది. రెండేళ్ల కిందట 2021లో చైనా ఇంజినీర్లతో వెళ్తోన్న బస్సుపై ఉగ్రదాడి జరిగి.. 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతులకు మిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని చైనా డిమాండ్‌కు పాక్ తలగ్గొంది. ఈ పరిహారం చెల్లించాల్సి ఉంది. ఈ ఘటనపై చైనా బృందాలు స్వయంగా పాకిస్థాన్‌కు వచ్చి దర్యాప్తు చేపట్టడం గమనార్హం. అదే ఏడాది ఏప్రిల్‌లో క్వెట్టాలో ఓ విలాసవంతమైన హెటల్‌పై కూడా బాంబుదాడి చేసి చైనా దౌత్యవేత్తను చంపేశారు. వన్ బెల్ట్ వన్ రోడ్డు మిషన్‌లో భాగంగా చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పనులను డ్రాగన్ చేపట్టింది. ఇందులో భాగంగా నిర్మిస్తోన్న ప్రాజెక్టులను పాక్ ప్రజలు ముఖ్యంగా బలూచిస్థాన్ వాసులు వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో పాక్‌లో చైనా ఆధిపత్యం చెలాయించి.. కీలకమైన వనరులను హస్తగతం చేసుకునే కుట్రలు చేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.



# అప్పులు ఘనం ఆస్తుల కల్పన శూన్యం

## మూలధన వ్యయంలో దేశంలో అట్టడుగున ఆంధ్రప్రదేశ్



అట్టడుగున రాష్ట్రం

మూలధన వ్యయంలో నాగాలాండ్ కంటే వెనకబడిన ఏపీ

బడ్జెట్ కేటాయింపులో 23% మాత్రమే ఖర్చు • ఆర్థిక అరాచకానికి పరాకాష్ఠగా పేర్కొంటున్న నిపుణులు

మూలధన వ్యయం అంటే

మొదటి 4 రాష్ట్రాలు | 2022-23 ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం (శాతం) | చివరి 4 రాష్ట్రాలు

| రాష్ట్రం | శాతం |
|---|---|
| కర్ణాటక | 130.6 |
| సిక్కిం | 125.5 |
| అరుణాచల్ ప్రదేశ్ | 118.8 |
| బిహార్ | 100.5 |
| హర్యానా | 48.1 |
| నాగాలాండ్ | 47.7 |
| త్రిపుర | 41.3 |
| ఆంధ్రప్రదేశ్ | 23.1 |

చిట్టచివరన మన రాష్ట్రం

- నాగాలాండ్ మూలధన వ్యయం రూ.7,936 కోట్లు
- ఏపీ మూలధన వ్యయం రూ.6,917 కోట్లు (బడ్జెట్లో 23%)
- 2018-19లో ఇది 9,856 కోట్లు (నాటి బడ్జెట్లో 72%)



◀మూలధన వ్యయం



## నీ సంపద పెరిగితే చాలా? ప్రజల ఆదాయం పెరగక్కర్లేదా జగన్ రెడ్డీ?